ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
విశాఖపట్నం
జిల్లా వార్తలు
శనివారం 15 జూన్ 2024



▶ ఉక్కు వీవీవీ స్కూల్‌పై కొనసాగుతున్న చర్చలు
- శుక్రవారం తెరచుకున్న పాఠశాల
- విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించిన యాజమాన్యం
- ప్రారంభం కాని తరగతులు
- నేడు మరో దఫా చర్చలు ... పాఠశాల కొనసాగింపుపై స్పష్టత

- వివరాలు I పేజీలో

అనిత... అరుదైన ఘనత


వంగలపూడి అనిత

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి హోం మంత్రి పదవి దక్కించుకున్న తొలి నేతగా రికార్డు

- విపత్తుల నిర్వహణ శాఖ కూడా కేటాయింపు
- సర్వత్రా హర్షం

అనకాపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): **పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనితకు రాష్ట్ర మంత్రివర్గంలో కీలక శాఖ లభించింది. ఆమెకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హోం, విపత్తుల నిర్వహణ శాఖ కేటాయించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి హోం మంత్రిత్వ శాఖ దక్కించుకున్న తొలి వ్యక్తిగా ఆమె అరుదైన గుర్తింపుపొందారు. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఎంతోమంది మంత్రులుగా పనిచేశారు. అయితే హోం మంత్రిగా పనిచేసే అవకాశం మాత్రం ఎవరికీ లభించలేదు.**

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పాడేరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన మత్స్యరాస మణికుమారి గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగా పనిచేశారు. అలాగే సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు రోడ్లు, భవనాలు, అటవీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రిగా పనిచేశారు. అదేవిధంగా మరో టీడీపీ సీనియర్ నేత దాడి వీరభద్రరావు సమాచార శాఖా మంత్రిగా పనిచేశారు. మాడుగుల నియోజకవర్గానికి చెందిన రెడ్డి సత్యనారాయణ పశు సవర్ధక శాఖా మంత్రిగా, బండారు సత్యనారాయణమూర్తి మునిసిపల్ మంత్రిగా, ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మానవ వనరుల మంత్రిగా పనిచేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చోడవరం ప్రాంతానికి చెందిన బలిరెడ్డి సత్యారావు నీటి పారుదల శాఖా మంత్రిగా, అనకాపల్లి చెందిన కొణతాల రామకృష్ణ వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, పాడేరుకు చెందిన మత్స్యరాస బాలరాజు ప్రింటింగ్, స్టేషనరీ శాఖా మంత్రిగా, పసుపులేటి బాలరాజు గిరిజన సంక్షేమ శాఖా మంత్రులుగా పనిచేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యాటక శాఖా మంత్రిగా,మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా, గుడివాడ అమర్‌నాథ్ పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రిగా పనిచేశారు. గతంలో చూస్తే...1967-1977లో భీమిలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన పీవీజీ రాజు విద్యాశాఖా మంత్రిగా, 1992లో పెందుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన గుడివాడ గురునాథరావు సాంకేతిక శాఖా మంత్రిగా

... మిగతా 6వ పేజీలో

పల్లాకు కీలక పదవి?

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఆయన పేరును పరిశీలిస్తున్నట్టు సమాచారం
- అచ్చెన్నాయుడు స్థానంలో నియామకం
- అమరావతి నుంచి పిలుపు


పల్లా శ్రీనివాసరావు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఇటీవల జరిగిన ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన పల్లా శ్రీనివాసరావుకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించనున్నట్టు తెలిసింది. తొలుత ఆయనకు మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే ఆ సామాజిక వర్గంలో ఇద్దరిని తీసుకోవడంతో ఆయనకు అవకాశం లభించలేదు. ఈ నేపథ్యంలో పార్టీ పగ్గాలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా పల్లా శ్రీనివాసరావును నియమించాలని చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

ప్రస్తుతం రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన కింజరాపు అచ్చెన్నాయుడు ఉన్నారు. ఆయన్ను ఇప్పుడు మంత్రివర్గంలోకి తీసుకొని వ్యవసాయ శాఖ అప్పగించారు. దాంతో పార్టీ బాధ్యతలను బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికే ఇవ్వాలని అధిష్ఠానం భావించింది. పల్లా శ్రీనివాసరావు గత ఐదేళ్ల విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షునిగా సమర్థంగా పనిచేశారు. అందరినీ కలుపుకొని వెళుతూ, ప్రతిపక్ష పార్టీతో నువ్వా?, నేనా?... అన్నట్టు పోరాడడంతో ఆయన సేవలను అధిష్ఠానం గుర్తించింది. శుక్రవారం పార్టీ కార్యాలయం నుంచి పిలుపు రావడంతో పల్లా విజయవాడ బయలుదేరి వెళ్లారు. రాత్రికి చంద్రబాబునాయుడును కలిసి మాట్లాడే అవకాశం ఉంది.

తెలుగుదేశం కుటుంబం

పల్లా శ్రీనివాసరావు కుటుంబానికి మొదటి నుంచి తెలుగుదేశం పార్టీతో

... మిగతా 6వ పేజీలో

చెరువును కబ్జేశారు

ఆనందపురం మండలంలో రూ.120 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా


చెరువు మధ్య నుంచి గోడ కోసం చేపట్టిన నిర్మాణం

- లేఅవుట్ వేసేందుకు రియల్టర్ యత్నం
- మాజీ వీఆర్ఓ సహకారం...
- పట్టించుకోని అధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ప్రభుత్వ భూముల కబ్జా ఆగడం లేదు. వైసీపీ హయాంలో ఎంపిక చేసుకున్న భూములను కొందరు రియల్టర్లు హస్తగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆనందపురం మండలంలో సుమారుగా రూ.120 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గుప్పిట్లో పెట్టుకొని లేఅవుట్ వేస్తున్నారు.

ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీ జాతీయ రహదారిని ఆనుకొని ఉంది. ఇక్కడ వీఎంఆర్‌డీఏ సహా పలు రియల్ ఎస్టేట్ సంస్థలు లేఅవుట్లు వేయడంతో భూమి ధరలకు రెక్కలు వచ్చాయి. దాంతో ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి పలువురు యత్నిస్తున్నారు. వారికి రిటైర్డ్ అధికారులతో పాటు ప్రస్తుత రెవెన్యూ సిబ్బంది కూడా సహకారం అందిస్తున్నారు. శొంఠ్యాం పంచాయతీ మధుర మిందివానిపాలెం పరిసర కొండల్లో కురిసిన వర్షం...వాగుగా

... మిగతా 6వ పేజీలో

క్షీరాభిషేకం


మెగా డీఎస్సీకి ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ చిత్రాలకు క్షీరాభిషేకం చేస్తున్న నిరుద్యోగ పోరాట సమితి, టీఎన్ఎస్ఎఫ్ నేతలు

-వార్త 6లో

నగరంలో రక్షణ మంత్రి


తూర్పు నౌకాదళం ప్రధాన కేంద్రాన్ని సందర్శించిన రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

- వార్త మెయిన్ ఎడిషన్‌లో

జిల్లాలో 1,65,432 మంది పెన్షనర్లు

- పదకొండు కేటగిరీలకు చెందిన 1,40,218 మందికి పింఛన్ 3,000 నుంచి 4,000కు పెంపు
- విభిన్న ప్రతిభావంతులకు రూ.6 వేలు
- పూర్తిస్థాయి వైకల్యంతో బాధపడే వారికి రూ.15 వేలు
- పక్షవాతంతో మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం సామాజిక పింఛనుదారులకు ఇచ్చే మొత్తాలను పెంచుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసు కున్నారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే అందుకు సంబంధించిన ఫైలుపై సంతకం చేశారు. జిల్లాలో వివిధ రకాల పెన్షన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల సంఖ్య 1,65,432. ఇందులో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లు గీత కార్మికులు, చెప్పులు కుట్టేవారు, నేత కార్మికులు, కళాకారులు, హెచ్ఐవీతో బాధపడుతూ ఏఆర్‌టీ సెంటర్లలో మందులు వాడేవారు, ట్రాన్స్‌జెండర్స్, డప్పు కళాకారులు వంటి 11 కేటగిరీలకు చెందిన వారికి ప్రస్తుతం మూడు వేల

... మిగతా 6వ పేజీలో

హైవేపై దారిదోపిడీలు

నగరంలో ఆకతాయిల హల్‌చల్

- ఒంటరిగా నడిచి వెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులను అటకాయించి సెల్‌ఫోన్‌లు, జేబులో ఉండే నగదును దోచుకుంటున్న వైనం
- అక్కయ్యపాలెం జంక్షన్ నుంచి కంచరపాలెం వరకూ వరుస ఘటనలు
- హైవే పెట్రోలింగ్ ఏర్పాటుచేస్తేనే దోపిడీలకు అడ్డుకట్ట
- పోలీసులు దృష్టిసారించాలంటున్న నగర వాసులు




(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఒక ప్రైవేటు కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి కొద్దిరోజుల కిందట అర్ధరాత్రి దాటిన తర్వాత తన విధులు ముగించుకుని ఎన్ఏడీ జంక్షన్ ప్రాంతంలో గల ఇంటికి వెళ్లేందుకు ఆటో కోసం తాటిచెట్లపాలెం జంక్షన్ వైపు నడిచివెళుతుండగా జాతీయ రహదారిపై బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అటంకించారు. చేతిలోని సెల్‌ఫోన్ తోపాటు జేబులో నగదు లాక్కోబోయారు. ఎదురు తిరగడంతో రాళ్లతో దాడి చేశారు. అక్కయ్యపాలెంలో గల ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి గురువారం అర్ధరాత్రి సమయంలో విధులు ముగించుకుని మధురవాడలోని తన ఇంటికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. జాతీయ రహదారిపై పోర్టు స్టేడియం వద్దకు వెళ్లేసరికి ఫోన్ రావడంతో బైక్‌ను రోడ్డు పక్కన ఆపారు. అదే సమయంలో వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ముగ్గురు యువకులు...ఆయన చేతిలోని

... మిగతా 6వ పేజీలో

జవహర్‌రెడ్డి భూదందాపై ఫోకస్

బినామీల పేరుతో డి.పట్టా భూముల కొనుగోళ్లపై టీడీపీ ఆరా



- జిల్లాలో 700 ఎకరాలకు ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్లు
- అధినేతకు నివేదిక సమర్పించాలని నేతల నిర్ణయం
- మరోవైపు కొనసాగుతున్న త్రిలోక్, సుభాష్‌ల కొనుగోళ్లు

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): **ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో జవహర్‌రెడ్డి బినామీలు విశాఖపట్నం పరిసరాల్లో జరిపిన భూముల లావాదేవీలపై తెలుగుదేశం నేతలు దృష్టిసారించారు.**

డి.పట్టాదారులతో ఒప్పందాలు కుదుర్చుకుని ఆ తరువాత ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్లు జారీ చేయించుకున్న భూముల వివరాలు సేకరిస్తున్నారు. విశాఖ పరిసరాల్లో గడచిన ఐదేళ్లలో వైసీపీ నేతలు సాగించిన భూ దందాపై విచారణ చేపడతామని ఎన్నికల ముందు టీడీపీ నేతలు ప్రకటించారు.

డి.పట్టాదారులకు భూములు అమ్ముకునే హక్కు కల్పిం చాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోకముందే జవహర్‌రెడ్డి బినామీలు రంగంలోకి దిగారు. ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల్లో

... మిగతా 6వ పేజీలో

ఉక్కు ఉద్యోగుల టూర్‌కు యాజమాన్యం అనుమతి

- ప్లాంటులో వెల్లువెత్తుతున్న విమర్శలు



ఉక్కుటౌన్‌షిప్, జూన్ 14: విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. సంస్థ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, ఈ నేపథ్యంలో జీతాలు ఆలస్యమవుతున్నాయని యాజమాన్యం చెబుతోంది. మరోవైపు నిధులు ఇవ్వలేమని చేతులెత్తేయడంతో విశాఖ విమల విద్యాలయం మూతపడింది. ఈ నేపథ్యంలో కొంతమంది ఉద్యోగులను వివిధ ప్రాంతాలకు టూర్లకు పంపించేందుకు యాజమాన్యం అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంస్థ ఆర్థిక పరిస్థితి బాగాలేని సమయంలో ఇలాంటి అనవసర ఖర్చులను ప్రోత్సహించడమేమిటని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. స్టీల్‌ప్లాంట్‌లోని కీలక విభాగంలోని 36 మందిని ఈ నెల 19నుంచి 21వరకు మూడు రోజుల టూర్‌కు అనుమతులు మంజూరు చేయడంతో కార్మిక సంఘ నాయకులు మండిపడుతున్నారు. విమాన ప్రయాణం మినహా ఇతర మార్గాలు లేని ప్రదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వడంతో రూ.లక్షల్లో ఖర్చులవుతాయని, జీతాలు ఇవ్వలేని సమయంలో ఇలాంటి వృథా ఖర్చులు అవసరమా అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

దుర్గాలమ్మ రోడ్డులో ఆక్రమణల తొలగింపు



ఫుట్‌పాత్‌పై ఆక్రమణలు తొలగిస్తున్న పోలీసులు

పూర్ణామార్కెట్, జూన్ 14: పూర్ణామార్కెట్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లన్నీ వ్యాపారుల గుప్పిట్లో ఉన్నాయి. కొత్తగా నిర్మించిన ఆర్టీసీ బస్టాప్‌లను వ్యాపారులు ఆక్రమించారు. ఈ స్థితిలో ఎట్టకేలకు టుటౌన్ ట్రాఫిక్ పోలీసులు వీటి నిరోధానికి శుక్రవారం చర్యలకు దిగారు. బారెక్స్ రోడ్డు వైపు మెయిన్ రోడ్డు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి బీరువాలు తయారీ, అమ్మకందారుల సామగ్రిని తొలగించారు. ఈ డ్రైవ్‌లో టుటౌన్ ట్రాఫిక్ ఎస్‌ఐతో పాటు పోలీసులు ఉన్నారు,



కేక్ కట్ చేసి లబ్ధిదారులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



చంద్రబాబు ఫ్లెక్సీకి స్వీట్స్ తినిపిస్తున్న నాయకులు, అభిమానులు

రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం

- డీఎస్సీ, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు తదితర వాటిపై సంబరాలు
- చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

డాబాగార్డెన్స్, జూన్ 14: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు సంక్షేమ పథకాల హామీలను అమలు చేస్తూ సంతకాలు చేయడం హర్షణీయమని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. డాబాగార్డెన్స్ కృష్ణాగార్డెన్స్ కార్యాలయంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్, లబ్ధిదారులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూఇచ్చిన ముఖ్యమైన హామీలు అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు చర్యలు తీసుకోవడంపై ధన్యవాదాలు తెలిపారు. డీఎస్సీపై చంద్రబాబు తొలి సంతకం చేయడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తికానుందన్నారు. విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యాపారులకు గత ప్రభుత్వంలో ఉన్న ఇబ్బందులు ఉండవన్నారు. రాష్ట్రమంత్రివర్గం కూర్పు అద్భుతంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటనునిలబెట్టుకుంటానని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

మాట తప్పని మడమ తిప్పని నేత చంద్రబాబు

మహారాణిపేట:ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే కీలకమైన పథకాల అమలుపై సంతకాలు చేపట్టి చంద్రబాబు నాయుడు మాటతప్పని నాయకుడిగా నిలిచారని టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు.

అనంతరంఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఐదు సంక్షేమ పథకాలు తక్షణం అమలు చేసేలా సంతకాలు చేసి అన్ని వర్గాలకు మేలు చేశారన్నారు. దీంతో రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమైందన్నారు. తిరుపతి దేవస్థానంలో భక్తుల అన్న ప్రసాదం కూడా నాణ్యత లేకుండా చేసిన ఘ నుడు జగన్ అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయ కులు ఉరుకూటి నారా యణరావు, బి. రాజశేఖర్, బుడమూరు గోవింద్ , గేడి నర సింహాచారి, కేదారి లక్ష్మి, కార్యకర్తలు తదితదితరులు పాల్గొన్నారు.

ప్యాకర్స్, మూవర్స్‌లో అక్రమాల నియంత్రణకు చర్యలు

ది వైజాగ్ ప్యాకర్స్, మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరరావు



మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

అక్కయ్యపాలెం, జూన్ 14: ప్యాకర్స్, మూవర్స్ ముసుగులో జరుగుతున్న అనధికారిక కార్యకలాపాల నియంత్రణకు ది వైజాగ్ ప్యాకర్స్, మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చర్యలు తీసుకుంటున్నట్టు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సుందరరావు, కె.నూకేష్ తెలిపారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. తమ అసోసియేషన్ 2022లో ప్రారంభమైందని చెప్పారు. కొంతమంది ప్యాకర్స్, మూవర్స్ ముసుగులో కొన్ని రకాల అనధికారిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వీటిపై నోటీసులు జారీ చేశామన్నారు. వినియోగదారులు తమకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తమ అసోసియేషన్ సభ్యుల ద్వారా ఇళ్ల సామగ్రి రవాణా చేసుకోవాలని సూచించారు. తద్వారా అనధికార వ్యాపారం చేస్తున్న వారిని కట్టడి చేయడంలో తమకు సహకరించేందుకు దోహదపడుతుందన్నారు. తమ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తిగల వారు 99491 24137 ఫోన్‌లో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డేటి సత్తిబాబు, కోరుబిల్లి ఈశ్వరరావు, కోశాధికారులు సీహెచ్ శ్రీకాంత్, ప్రమోద్‌రెడ్డి, సతీష్, అదనపు కార్యదర్శులు రవీంద్ర నాయర్, ఇల్లా రమేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ న్యాప్ కిన్ మెషిన్ వితరణ



కెమికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు మెషిన్‌ను అందజేస్తున్న ప్రతినిధులు

కంచరపాలెం, జూన్ 14: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాలలో చదువుచున్న బాలికల సౌ కర్యార్థం రూ.35 వేల విలువ గల శానిటరీ న్యాప్ కిన్ మెషిన్‌ను అమెజాన్ ఇండియా, సీ 3 ఇండియా సంస్థలు వితరణగా సమకూర్చాయి. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణకు శుక్రవారం సంస్థ ప్రతినిధులు రాజీవ్,నరేంద్ర, డి.పూర్ణాంద్ ఈ మెషిన్‌ను అందజేశారు. కళాశాలలో చదువుచున్న 450 మంది బాలికల రుతు క్రమ పరిశుభ్రతకు న్యాప్‌కిన్‌లు తయారుచేసి వినియోగించనున్నారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ ప్రతినిధులు విద్యార్థులు జెండర్ సెన్సిటైజేషన్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. బీవీ లక్ష్మణరావు, వీ శ్రీకాంత్‌తో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో విజయవంతంగా ఎన్నికల నిర్వహణ : కలెక్టర్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న అధికారులు

సిరిపురం, జూన్ 14 : జిల్లాలోని అందరి అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ మల్లికార్జున అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యులైన అధికారులు, సిబ్బందికి శుక్రవారం సాయంత్రం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఏరీనాలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు సీపీ రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, తదితరులు ఎన్నికల అధికారులు సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం ఉద్యోగులకు జిల్లా యంత్రాంగం తరఫున అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

ఎంపీ శ్రీభరత్‌కి అభినందనలు



ఎంపీ శ్రీభరత్‌కి పుష్పగుచ్ఛం అందచేస్తున్న నజీర్

సీతమ్మధార, జూన్ 14: విశాఖ ఎంపీ శ్రీభరత్‌ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గొంప ధర్మారావు, వీర్రాజు, మహమ్మద్ గౌస్, కాలేశా, మహ్మద్ మహమత్తుల్లా, షేక్ యా సిన్‌పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి

- పోర్టు చైర్మన్‌తో చర్చించిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ



పోర్టు చైర్మన్ అంగముత్తుతో ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్/ జ్ఞానాపురం జూన్ 14: విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని పోర్టు పరిసర ప్రాంతాల్లో కాలుష్య నివారణపై తగిన చర్యలు తీసుకోవాలని పోర్టు చైర్మన్ డా. మాదయ్యాన్ అంగముత్తును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను కలిసి కాలుష్యంతో తలెత్తుతున్న ఇబ్బందులపై చర్చించారు. ప్రత్యేక దృష్టిసారించి త్వరితగతిన కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కొబ్బరితోట ప్రాంతం నుంచి పెరిరోడ్డు వరకు ఆధునీకీకరించి కాలువకు ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని, సీఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని కోరారు. కాలుష్య నియంత్రణకు తీసుకునే చర్యలకు తాను పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పోర్టు ప్రాంతంలోని బొగ్గు నిల్వలపై పరదాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణను సత్కరించారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

- నిరుద్యోగ పోరాట సమితి హర్షాతిరేకాలు

సీతంపేట: ముఖ్యమంత్రిగా మెగా డిఎస్సీపై తొలి సంతకం చేయడాన్ని స్వాగతిస్తూ చంద్రబాబునాయుడు చిత్ర పటానికి ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిరుద్యోగ యువతతో కలిసి ఈ కార్య క్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం చేయలేని పనిని తెలుగుదేశం ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు కొల్లూరి రూప, ప్రదీప్, సేనాపతి సన్యాసి నాయుడు, సత్యనారాయణ, వియ్యపు ఎర్రాజి, మణికంఠ, యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన శాప్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు



జిమ్నాస్టిక్ చిన్నారులతో అతిథులు, డీఎస్‌డీవో

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూన్ 14: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు శుక్రవారం ముగిశారు. బీచ్‌రోడ్డు పాండురంగపురంలోని డీఎస్‌ఏ ఇండోర్ హాల్లో జరిగిన ము గింపు కార్యక్రమానికి ద్రోణాచార్య అవార్డీ ఐ. వెంకటేశ్వరరావు, ద ఒలింపిక్ సంఘం విశాఖ కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా వివిధ క్రీడాంశాలలో శిక్షణ పొందిన చిన్నారులకు ధ్రువపత్రాలు, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గ్యాలియట్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 14 క్రీడాంశాలలో జరిగిన శిబిరాలలో 8నుంచి 14 ఏళ్లలోపు చిన్నారులు పాల్గొని తర్ఫీదు పొందారని తెలిపారు.

అనిత... అరుదైన ఘనత

... 5వ పేజీ తరువాయి

పనిచేశారు. 1983లో భీమిలి నుంచి టీడీపీ తరఫున గెలిచిన పూసపాటి ఆనంద గజపతిరాజు విద్యా మంత్రిగా పనిచేశారు. 1989లో భీమిలి నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచిన ఆర్ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు ఆబ్కారీ శాఖా మంత్రిగా పనిచేశారు. అయితే మొట్ట మొదటిసారి జిల్లాకు హోం మంత్రి పదవి లభించింది.

విషయ పరిజ్ఞానం...

వంగలపూడి అనిత ఉపాధ్యాయినిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి తొలిసారి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో పోటీ చేసి ఓటమి చవిచూసిన ఆమె... ఈసారి పాయకరావుపేట నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. రెండు రోజుల క్రితం కొలువుతీరిన కొత్త ప్రభుత్వంలో మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. ఉపాధ్యాయినిగా పనిచేయడం ఆమెకు కలిసొచ్చింది. సామాజిక, రాజకీయ అంశాలపై ఆమెకు చక్కటి అవగాహన ఉంది. విషయ పరిజ్ఞానంతో సూటిగా మాట్లాడగలరు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న ఆమెను గత వైసీపీ ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలని యత్నించినా వెనక్కి తగ్గలేదు. ధైర్యంతో ముందడుగు వేశారు. వైసీపీ అరాచకాలు, పాలనాపరమైన వైఫల్యాలను గట్టిగా నిలదీశారు. ఎస్సీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమెపై వైసీపీ ప్రభుత్వం అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి భయపెట్టే ప్రయత్నం చేసినా ఆమె ఏమాత్రం జంకలేదు. అనిత పోరాట పటిమను గుర్తించిన టీడీపీ అధిష్ఠానంహోం మంత్రిగా బాధ్యతలు అప్పగించిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

చెరువును కప్పేశారు

... 5వ పేజీ తరువాయి

మారి పైడితల్లమ్మ గుడి మీదుగా శాలోడి చెరువును దాటుకుంటూ గంభీరం రిజర్వాయర్‌కు వెళుతుంది. ఆ ప్రవాహం వెళ్లే భూములన్నీ ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో ఉన్నాయి. ఇదే క్రమంలో సర్వే నంబరు 319/1లో ఎనిమిది ఎకరాల శాలోడి చెరువు కూడా ఉంది. అది గెడ్డవాగు కిందే ఉంది. దీనికి చుట్టుపక్కల భూములు కొనుగోలు చేసిన కొందరు రియల్టర్లు చెరువుపై కన్నేశారు. దీనిని ఆక్రమించుకోవడానికి నాలుగేళ్లుగా యత్నిస్తున్నారు. రాత్రివేళల్లో మట్టిని తీసుకువచ్చి చెరువును కప్పేయడం ప్రారంభించారు. స్థానికులు కొందరు గమనించి అధికారులకు ఫిర్యాదు చేశారు. తాత్కాలికంగా పనులు ఆపినా, ప్రక్రియ మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారు. ఇలా చెరువును సగం వరకు పూడ్చేశారు. గర్భం లేకుండా చేశారు. చుట్టు పక్కల భూమితో సమానంగా దానిని మార్చేశారు. ఇప్పుడు ఆ చెరువును రెండు భాగాలుగా చేసి అటు కొంత, ఇటు కొంత కలిపేసుకోవడానికి మధ్య నుంచి ప్రహరీ కోసం గోడ నిర్మాణం చేపట్టారు. ఇది భారీఎత్తున జరుగుతోంది. ఈ భూముల్లో లేఅవుట్ వేయడానికి ఓ రియల్ ఎస్టేట్ సంస్థ వీఎంఆర్‌డీఏకు కూడా దరఖాస్తు చేసింది. ఈ పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లో కొందరు ఆక్రమణదారులు ఉన్నారు. వారిని కూడా రియల్టర్లు బెదిరిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారినందున, కొత్త అధికారుల కోసం అంతా ఎదురుచూస్తున్నారు. ఇదే అదనుగా భావించిన రియల్టర్లు అంతా కూడ బలుక్కొని గోడ నిర్మాణం వేగవంతం చేశారు. దీనిపై గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే దీనిపై రెండుసార్లు ఫిర్యాదు చేశామని, స్థానిక రెవెన్యూ అధికారులు గొడవలు పడవద్దని సర్దిచెబుతున్నారే తప్ప ఆక్రమణలను తొలగించడం లేదని ఆరోపిస్తున్నారు. దీనిపై వివరణ కోరేందుకు వీఆర్‌ఓ వరలక్ష్మికి ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు. రియల్టర్ల వద్ద డబ్బులు తీసుకొని రిటైర్డ్ వీఆర్‌ఓ ఒకరు రికార్డులు మార్పించేశారని ప్రచారం జరుగుతోంది. దీనిపై జిల్లా అధికారులు విచారణ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

హైవేపై దారిదోపిడీలు!

... 5వ పేజీ తరువాయి

సెల్‌ఫోన్ లాక్కొనేందుకు యత్నించారు. ఆయన వెంటనే అప్రమత్తమై గట్టిగా అరవడంతో అక్కడి నుంచి పరారయ్యారు.

నగరంలో ఈ తరహా ఘటనలు పెరిగిపోతున్నాయి. శివారు ప్రాంతాలతోపాటు నగర నడిబొడ్డున జాతీయ రహదారిపైనే ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకోవడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. నగరంలో కొంతమంది ఆకతాయిలు గ్రూపులుగా ఏర్పడి అర్ధరాత్రి సమయంలో దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం ప్రధానంగా పెందుర్తి-ఆనందపురం జాతీయ రహదారిపైనా, అలాగే ఆనందపురం నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ, నగర పరిధిలో అక్కయ్యపాలెం జంక్షన్ నుంచి కంచరపాలెం జంక్షన్ మధ్య ప్రాంతాలను ఎంచుకుంటున్నారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది యువకులు అర్ధరాత్రి వేళ లారీలను ఆపి డ్రైవర్, క్లీనర్లను కొట్టి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌లు, నగదు లాక్కొన్న సంఘటనలు పలుమార్లు జరిగాయి. ఈ విధంగా జాతీయ రహదారిపై లారీలను ఆపి దారిదోపిడీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు కొన్నాళ్ల కిందట అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నగర పరిధిలో విషయానికి వస్తే అక్కయ్యపాలెం జంక్షన్ నుంచి కంచరపాలెం జంక్షన్ వరకూ జాతీయ రహదారికి ఇరువైపులా పలుచోట్ల గుబురుగా చెట్లు ఉన్నాయి. రాత్రివేళ ఆయా చెట్ల వద్ద చీకటిగా ఉంటుంది. అలాంటిచోట్ల కొంతమంది దొంగలు, ఆకతాయిలు దారికాసి అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా వెళ్లేవారిని అడ్డుకుని, ఎదురు తిరిగితే దాడి చేసి మరీ వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌లు, నగదు, విలువైన వస్తువులు వంటివి గుంజుకుపోతున్నారు. ఈ తరహా సంఘటనలు తరచూ జరుగుతున్నందున పోలీసులు సీరియస్‌గా దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు. నగర నడిబొడ్డున జాతీయ రహదారిపైనే భద్రత లేకపోతే ఎలాగని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఆయా ప్రాంతాలను కవర్ చేసేలా రాత్రి పూట జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

జవహర్‌రెడ్డి భూదందాపై ఫోకస్

... 5వ పేజీ తరువాయి

ఆయన బినామీలుగా ప్రచారం జరుగుతున్న త్రిలోక్, సుభాష్‌లు రైతులతో ఒప్పందాలు చేసుకుని ఎకరాకు రెండు లక్షల నుంచి రూ.ఐదు లక్షల వరకు అడ్వాన్స్ ఇచ్చారు. గత ఏడాది డిసెంబరు 18న డి.పట్టా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి జీవో 596 విడుదలైంది. ఆ తరువాత కొద్దిరోజులకే జిల్లా అధికార యంత్రాంగం ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్లు మంజూరుచేయడం మొదలెట్టింది. దాంతో బినామీలు ఒక్కొక్క గ్రామంలో రైతుల నుంచి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. జిల్లాలో 700 ఎకరాలకు ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్లు జారీచేశామని కలెక్టర్ మల్లికార్జున ప్రకటించారు. ఇలా అనుమతులు వచ్చిన భూముల్లో మెజారిటీ వాటా త్రిలోక్, సుభాష్‌లు కొనుగోలు చేశారు. గండిగుండం, రామవరం, మామిడిలోవ, శొంఠ్యాం, గిడిజాల, అన్నవరం, నేరేళ్లవలస తదితర గ్రామాల్లో జవహర్‌రెడ్డి బినామీలు భూములు కొనుగోలు చేశారు. దీనిపై ఒక నివేదిక రూపొందించి తమ అధినేత చంద్రబాబు నాయుడుకు అందజేయాలని టీడీపీనేతలు నిర్ణయించారు. అలాగే, వైసీపీ ఓటమిపాలై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి దీర్ఘకాలిక సెలవులో వెళ్లినా త్రిలోక్, సుభాష్‌లు మాత్రం ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల్లో అడ్వాన్స్‌లు ఇచ్చి అగ్రిమెంట్లు చేసుకున్న రైతులను కలిసి రిజిస్ట్రేషన్లు చేయాల్సిందిగా ఒత్తిడి తీసుకువస్తున్నట్టు తెలిసింది. కొత్త ప్రభుత్వంలో అధికారుల బదిలీలు జరిగేలోగా రిజిస్ట్రేషన్లు అయ్యేలా చూడాలని సబ్ రిజిస్ట్రార్‌లను కోరుతున్నారు. ఇప్పటివరకూ జవహర్‌రెడ్డి కనుసన్నలలో పనిచేసే సబ్ రిజిస్ట్రార్లు ఇకపైకూడాఅలాగే నడుచుకుంటారాలేక పద్ధతి మార్చుకుంటారా?...అనేది చూడాలి.

పల్లాకు కీలక పదవి?

... 5వ పేజీ తరువాయి

అనుబంధం ఉంది. తండ్రి సింహాచలం కార్మిక సంఘం టీఎన్‌టీయూసీ నాయకుడు. గాజువాక సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. విశాఖ-2 ఎమ్మెల్యేగా 1994-1999 వరకు చేశారు. పల్లా శ్రీనివాస్ ఆ తరువాత రాజకీయాల్లో వచ్చారు. చిరంజీవి ప్రారంభించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009లో విశాఖ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో గాజువాక ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో జరిగిన ముక్కోణపు పోటీలో పవన్‌కళ్యాణ్, తిప్పల నాగిరెడ్డిలతో గాజువాక నుంచి తలపడ్డారు. 2024లో మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై పోటీ చేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ (95,235 ఓట్లు)తో గెలుపొందారు.

జిల్లాలో 1,65,432 పెన్షనర్లు

... 5వ పేజీ తరువాయి

రూపాయలు పెన్షన్ అందిస్తుండగా, వచ్చే నెల నుంచి నాలుగు వేలు ఇవ్వనున్నారు. ఈ 11 కేటగిరీలకు చెందిన పెన్షనర్స్ 1,40,218 ఉన్నారు. అలాగే, విభిన్న ప్రతిభావంతులకు ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్‌ను మూడు వేల నుంచి ఆరు వేలకు పెంచారు. వీరు 21,660 మంది ఉన్నారు. లెప్రసీతో బాధ పడే రోగులకు ప్రస్తుతం మూడు వేలు అందిస్తుండగా, ఈ మొత్తాన్ని ఆరు వేలకు ప్రభుత్వం పెంచింది. ఇంకా పూర్తిస్థాయి వైకల్యంతో బాధపడే వారికి ప్రస్తుతం రూ.3 వేలు ఇస్తుండగా, రూ.15 వేలు అందించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే, మంచం, వీల్‌చైర్‌కు పరిమితమైన పక్షవాతం బాధితులకు ప్రస్తుతం ఐదు వేలు పెన్షన్ అందిస్తుండగా, ఈ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచారు. తీవ్రమైన వెన్ను సంబంధిత సమస్యలతో బాధపడేవారికి, ప్రమాద బాధితులకు ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్‌ను రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. కిడ్నీ, లివర్, హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్న రోగులు, కిడ్నీ సమస్యతో డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తున్న వారికి ప్రస్తుతం ఐదు వేలు అందిస్తుండగా, వచ్చే నెల నుంచి రూ.10 వేలు చెల్లించనున్నారు.ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు, సికిల్‌సెల్ ఎనీమియా, తల సీమియా, తీవ్రమైన హీమోఫీలియాతో బాధపడే వారికి ప్రస్తుతం ఇస్తున్న పది వేలు కొనసాగనున్నది.

'కూటమి'ది చేతల ప్రభుత్వం

- సంక్షేమ పథకాల అమలుపై జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్



సీతంపేట, జూన్ 14: ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే నిరుద్యోగ యువతకు మేలు చేకూర్చేలా డీఎస్సీపై తొలి సంతకం, అలాగే, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర నిర్ణయాలు తీసుకుని తనది చేతల ప్రభుత్వంగా చంద్రబాబు నాయుడు నిరూపించారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. అన్నింటికంటే ప్రధానంగా ముఖ్యమంత్రి కార్యాలయమంటే ప్రజలు కనిపించని, ప్రజల మాట వినిపించని గోడల నుంచి బయటకు తీసుకువచ్చే రీతిలో సామాన్యుల మధ్య చంద్ర బాబు బాధ్యతలు తీసుకోవడం ద్వారా నిజమైన ప్రజాసేవకుడినని నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. దేశంలోని రాజకీయ, సినీ ప్రముఖులు, కేంద్రమంత్రులు ప్రమాణ స్వీకారోత్సవానికి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉత్తరాంధ్రలో అసైన్డ్ భూములను సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జవహర్‌రెడ్డి కొట్టి వేయడంపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారన్నారు. జగన్ పూర్తిగా ఉత్తరాంధ్రను కొండలను పిండి చేశారని, భూములను కబ్జా చేశారన్నారు. ఈ నేపథ్యంలో భూ అక్రమాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక విశాఖ నగరంలోని దసపల్లా, హయగ్రీవ్, ఎన్‌సీసీ భూ అక్రమాలపైనా దృష్టి పెట్టాని కోరుతున్నామన్నారు. జగన్ బొమ్మలున్నా, చదువుకునే పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఇతర వస్తువులు పంపిణీ విషయంలో అభ్యంతరం వ్యక్తంచేయకపోవడం కూటమి గొప్పతనమని కొనియాడారు. ఉత్తరాంధ్ర భూఅక్రమాలపై చంద్రబాబు విచారణ జరపించాలని కోరారు.

జాబ్‌మేళాలో 160 మంది ఎంపిక

కంచరపాలెం, జూన్ 14 : జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 417 నిరుద్యోగ యువత పాల్గొన్నారు. వీరికి ఉపాధికల్పనాధికారుల పర్యవేక్షణలో మేళాలో పాల్గొన్న 13 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రతిభ, అర్హతల ఆధారంగా 160 మందిని ప్రాథమిక ఎంపిక చేసినట్టు అధికారులు సీహెచ్. సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. వీరికి త్వరలో జాయినింగ్ ఆర్డర్స్‌ను అందజేయనున్నారు. కాగా, జాబ్‌మేళాలో భాగంగా అధికారులు, కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి

ఘనంగా బాలాజీ ఆలయ వార్షికోత్సవం

అక్కిరెడ్డిపాలెం, జూన్ 14: షీలానగర్ ఎస్బీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్వామికి వేదపండితులు పంచామృతాలతో అభిషేకించి, పూలు నగలతో, అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అంకురార్పణంలో భాగంగా విశ్వక్షేణ, వాస్తు పూజ, హోమాలు నిర్వహించారు. ఈ పూజలలో పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరిన స్టూడెంట్ కిట్లు

పెదగంట్యాడ, జూన్ 14: విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, స్టూడెంట్ కిట్లు అందజేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. మండల విద్యాశాఖ అధికారులు వీటిని పాఠశాలలకు తరలించారు. తరగతులు, విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీకి సిద్ధం చేశారు. మంగళవారం విద్యార్థులకు అందజేయనున్నామన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అగనంపూడి, జూన్ 14: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో దశ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి. సుధాకరబాబు తెలిపారు. ఎంపీసీ గ్రూపునకు 88 సీట్లు, సీఈసీ 44 సీట్లు, హెచ్‌ఈసీ గ్రూపునకు 44 సీట్లు, ఒకేషనల్ గ్రూపులు ఎంపీహెచ్‌డబ్ల్యూ (మహిళలు) 30 సీట్లు, ఈఈటీ గ్రూపు 30 సీట్ల భర్తీ చేస్తామన్నారు. ఇంతవరకు అన్ని గ్రూపుల్లో 120 మంది విద్యార్థులు ప్రవేశాల పొందారన్నారు. మిలిగిన ఖాళీ సీట్లలో విద్యార్థులు ప్రవేశాలకు గడువు జూలై 1వరకు గడువు ఉందన్నారు. అలాగే, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. మ రిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

అక్రమ షెడ్డు నిర్మాణంపై ఫిర్యాదు

వేపగుంట, జూన్ 14: వేపగుంట వరలక్ష్మీనగర్ దరి సింహాద్రినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటీ ఆవరణలో సొసైటీ అవసరాలకు కోసం వదిలిన స్థలంలో అక్రమంగా షెడ్డు నిర్మిస్తుండడంపై జెడ్సీ కె.హేమకు అసోసియేషన్ అధ్యక్షుడు పక్కి రాజా ఫిర్యాదు చేశారు. ఇక్కడి సొసైటీ లేఅవుట్ కాలనీ అవసరాల కోసం కొన్ని స్థలాలను ఖాళీగా వదిలారని, వీటిని జీవీఎంపీ 2007లో సాధీనం చేసుకుందన్నారు. షెడ్డు నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

కూర్మన్నపాలెం, జూన్ 14: వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. శుక్రవారం నీటి విభాగ అధికారులతో కలిసి వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. అవసరమైన చోట కొత్త పైప్‌లైన్‌లను వేస్తామని, బోరు బావుల మంజూరు కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఏఈ కేదారినాథ్, సునీల్, విజయరామరాజు, రాజన్‌రాజు, సూరిశెట్టి పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **మహరాజా :** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), తాతా (తగరపువలస)
- **మ్యూజిక్ షాపు మూర్తి:** రమాదేవి, విశేష్ (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **హరోం హర :** శ్రీరామ, శారద, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), రాములమ్మ (తగరపువలస)
- **సత్యభామ :** సంగం, శ్రీకన్య (గాజువాక)
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** వెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **గం గం గణేశా :** వెంకటేశ్వర, శ్రీకన్య (గాజువాక)
- **భజే వాయు వేగం :** శ్రీవెంకటేశ్వర, మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 35, టమాటా 50, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 40, పచ్చిమిర్చి 52, కాకరకాయలు 48, బీరకాయలు 48, ఆనపకాయలు 28, కాలీఫ్లవర్ 42, క్యాబేజి 24, క్యారెట్ 32, దొండకాయలు 32, బంగాళదుంపలు 32, అరటికాయ 7, మునక్కాడలు (కిలో) 64, అల్లం 170, బరబాటి 60, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ 23, బీన్స్ (పెన్సిల్) 135, పొటల్స్ 38, కీరదోస 32, కాప్సికమ్ 72, పొట్లకాయ 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 42, కంద 60, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	128
ఫారం ధర	--	148
విత్ స్కిన్	--	266
స్కిన్‌లెస్	--	276

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..


పెందుర్తిలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన అన్న క్యాంటీన్


గాజువాక వంటిల్లు రోడ్డులోని అన్న క్యాంటీన్

సిద్ధమవుతున్న అన్న క్యాంటీన్లు

- తీరనున్న నిరుపేదల ఆకలి
- ఐదేళ్లుగా మూలనపడేసిన జగన్ సర్కారు
- ప్రారంభానికి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్
- భవనాలను శుభ్రం చేయిస్తున్న అధికారులు

పెందుర్తి, జూన్ 14: నిరుపేదల కడుపునింపే మహత్తర పథకం అన్న క్యాంటీన్ల సేవలు మళ్లీ అందనున్నాయి. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దస్త్రంపై సంతకం చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్న క్యాటీన్ల భవనాలను గాలికి వదిలేయడంతో అవి ఎందుకూ కొరగాకుండా పోయాయి. వాటిని తిరిగి మరమ్మతులు చేయడంతో పాటు శుభ్రం చేసి, అందుబాటులోకి తీసుకవచ్చేందుకు సిబ్బంది శ్రమిస్తున్నారు. క్యాంటీన్ల ప్రాంగణంలో తుప్పలు, పిచ్చి మొక్కలు వ్యర్థాలతో నిండి అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా నిలిచాయి. సీఎం ఆదేశాలతో వాటికి పునరుజ్జీవం వస్తోంది.

కక్షతో మూలకు చేర్చిన వైసీపీ

అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ప్రభుత్వం అన్నక్యాంటీన్లపై కక్షతో వాటిని మూయించింది. దీంతో పెందుర్తిలో ఐదేళ్లుగా వృథాగా మిగిలిన భవనంలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. వాటిని సిబ్బంది పూర్తిగా తొలగించారు. క్యాంటీన్‌లో సామగ్రిని తిరిగి వినియోగానికి సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే అన్నక్యాంటీన్‌కు సరికొత్త సొగసులద్ది ప్రారంభోత్సవానికి వీలుగా తీర్చిదిద్దుతామని జీవీఎంసీ అధికారులు తెలిపారు. వేపగుంటలోని అన్నక్యాంటీన్‌ను కూడా సిద్ధం చేస్తామన్నారు.

గాజువాకలో...

గాజువాక: అన్న క్యాంటీన్‌లు ప్రారంభం కానున్నాయి. గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో వంటిళ్ల రోడ్డు, ఆటోనగర్, నమ్మిదొడ్డి జంక్షన్‌లో అన్న క్యాంటీన్‌లను గతంలో ఏర్పాటు చేశారు. పేదలు వీటి ద్వారా ఆకలి తీర్చుకునేవారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ క్యాంటీన్లను మూసివేసిన విషయం తెలిసిం దే. టీడీపీ అధికారంలోకి రావడంతో గాజువాక ప్రాంతంలోని మూడు అన్న క్యాంటీన్లను త్వరలో పునఃప్రారంభించే దిశగా స్థానిక అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఐదు సంతకాలపై టీడీపీ శ్రేణుల సంబరాలు

మల్కాపురం, జూన్ 14: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన తరువాత కీలకమైన అంశాలపై సంతకాలు చేసిన నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతం ఏడు వార్డుల (40, 58 నుంచి 63) తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) తనయుడు మౌర్యసింహ కేక్‌కట్‌చేసి కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్‌టీయుసీ జిల్లా అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ శీరం ఉమా మహేశ్వరి, మాతా శ్రీను, కోరాడ శ్రీనివాసరావు, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, పొట్టి మూర్తి, పొత్తబత్తుల శ్రీనివాసరావు, సీహెచ్ కన్నారావు తదితరులు పాల్గొన్నారు.


హామీల అమలు చిత్రాలను ప్రదర్శిస్తున్న నేతలు



గోపాలపట్నంలో సంబరాలు నిర్వహిస్తున్న నేతలు

గోపాలపట్నంలో...

గోపాలపట్నం: బాధ్యతలు చేపట్టిన తొలిరోజే ఎన్నికల హామీలను అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని టీడీపీ శ్రేణులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం గోపాలపట్నంలోని పశ్చిమ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు టీడీపీ పాలనలో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే తనయుడు మౌర్య సింహ, కార్పొరేటర్‌లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో...

పెందుర్తి: చారిత్రాత్మకమైన రీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఐదు సంతకాలు చేయడంపై శుక్రవారం పెందుర్తిలోని టీడీపీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జి పెంటకోట రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెందుర్తి కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆళ్ల రమేశ్, కిల్లి రమేశ్, పీలా జితేంద్ర, వేగి గోవింద, అప్పారావు, శ్రీను పాల్గొన్నారు.

ప్రజారంజక పాలనకు శ్రీకారం

గాజువాక: రాష్ట్రంలో ప్రజారంజక పాలనకు శ్రీకారం చుట్టినట్టు టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రానికి పట్టిన చీడ తొలగిపోయి మంచి రోజులు వచ్చాయన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలకు మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, అప్పారావు, రమేష్, నూకరాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


పెందుర్తి ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు

గాజువాక తెలుగుదేశం పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు

గాజువాక, జూన్ 14: గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులవుతారనే వార్తల నేపథ్యంలో గాజువాక పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్‌లు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి టపాసులు కాల్చారు. మంచి మెజారిటీతో విజయం సాధించిన నేతకు తగిన గౌరవం దక్కనుందన్నారు. కార్యక్రమంలో ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్‌లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.


గాజువాకలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్లు

కూర్మన్నపాలెంలో...


పెదగంట్యాడలో టీడీపీ శ్రేణుల సంబరాలు

కూర్మన్న పాలెం: గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అధిష్ఠానం ప్రకటించనుందనే సమాచారంలో శుక్రవారం రాత్రి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన పల్లాకు పార్టీ పగ్గాలను అప్పగించాలనుకోవడం హర్షణీయమన్నారు. విశాఖ ఉక్కు కోసం పోరాడిన పల్లాకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ విజయరామరాజు, రాజన్ రాజు, సత్తిబాబు, వర్రె రాంబాబు, డీవీ అప్పారావు, బి.ప్రకాష్, శ్రీను, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడలో..

పెదగంట్యాడ: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా గాజువాక ఎమ్మెల్యేకు అవకాశం లభిస్తుందనే ప్రచారంతో పెదగంట్యాడ టీడీపీ శ్రేణులు శుక్రవారం సంబరాలు జరిపారు. సీతానగరం ఎన్టీఆర్ సెంటర్లో కేక్ కట్ చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీముసురు శ్రీనివాసరావు, సింహాద్రి, సన్యాసిరావు, వెంకటేష్, సింహాద్రి పాల్గొన్నారు.


సంబరాల్లో పాల్గొన్న బొండా జగన్

దుర్గమాంబ ఆలయంలో పూజలు

అగనంపూడి, జూన్ 14: స్థానిక దుర్గమాంబ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు అమ్మవారిని నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. పరసర ప్రాంత గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పసుపు, కుంకుమలు, చీరలు సమర్పించి పూజలు చేశారు. స్థానిక బొర్రమాంబ పారాయణ సేవా సమితి మహిళలు ఆలయంలో లలితా పారాయణం, విష్ణుసహస్ర నామా పారాయణాన్నినిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తా గణేశ్, పారాయణ సేవా సమితి ఆర్గనైజర్ చిత్తా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం

పెందుర్తి, జూన్ 14: చినముషిడివాడ సాయినగర్‌లోని షిర్డీ సాయి ఆలయ నాలుగో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సాయినాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. క్షీరాభిషేకం చేసి విశేష అర్చనలతో నక్షత్ర హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన చేశారు. సుమారు వెయ్యి మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎన్.సుబ్బరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శానాపతి వసంతశంకరరావు, ముమ్మన దేవుడు తదితరులు పాల్గొన్నారు. సాయినాథుడ్ని దర్శించుకుని పూజలు చేశారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ఆటోనగర్, జూన్ 14: రక్తదానం పట్ల అపోహలను విడనాడి రక్తదానం చేసిన ప్రాణదాతలకు అభినందనలు అని వాసీవా అధ్యక్షులు సజ్జా పాండురంగ ప్రసాద్ అన్నారు. విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోషియేషన్, లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటోనగర్ వాసీవా భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఐలా కమిషనర్ కె.జయచంద్ర రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువత, పారిశ్రామిక వేత్తల సేవలను కొనియాడారు. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ ఎలక్ట్రికల్ పార్థసారథి, ఐలా మాజీ చైర్మన్లు యార్లగడ్డ సాంబశివరావు, ఎన్.శేషగిరిరావు, పి.పద్మావతి, పీవీ రామ ప్రసాద్, పి.ప్రభాకర్, ఆటోనగర్ పారిశ్రామిక వేత్తలు చీకటి సత్యనారాయణ, బాపిరాజు, నాగిరెడ్డి, ఇ.కృష్ణప్రసాద్, రమేష్, కిశోర్, ఏఎస్ఎన్ రాజు, కుమార్ రెడ్డి, ఎస్.సత్య, విశాలాక్షి, నాయుడు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన వారిని అభినందిస్తున్న వాసివా ప్రతినిధులు

ఆపదలో ఉన్న వారికి మేలు

ఉక్కుటౌన్‌షిప్: రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్టేనని స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్, ఏయూ పూర్వ ప్రిన్సిపాల్, ఎన్ఆర్ఐ ఆస్పత్రి మెడికల్ డీన్ డాక్టర్ సుధాకర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్టీల్‌ప్లాంట్ సీడబ్ల్యూసీ-1లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం అందక ఎవరూ ప్రాణాలు కోల్పోరాదన్నారు. ఈస్థితిలో ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. నిత్యం విధి నిర్వహణలో ఉండే ఉక్కు ఉద్యోగులు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం గొప్ప విషయమన్నారు. సీఐటీయూ గౌరవధ్యక్షుడు జె.అయోధ్యరాం మాట్లాడుతూ వందలాదిగా రక్తదానం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ డైరెక్టర్లు, ఆస్పత్రి హెచ్ఓడీ నవీన్‌కుమార్, కార్మిక సంఘ నాయకులు, అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెందుర్తిలో

పెందుర్తి: ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెందుర్తిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాడి శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని సీఐ ఎల్.రామకృష్ణ ప్రారంభించారు. 52 మంది రక్తదానం చేశారు. వారికి రమణచిట్టి ధ్రువీకరణ పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. పెంటకోట గణేశ్, పెతకంశెట్టి ఉమాశంకర్, రవి, మహేశ్, సన్నీయాదవ్,పి.భాను తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ శ్రీభరత్‌ను కలిసిన సీ ప్రతినిధులు

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 14: విశాఖ ఎంపీ శ్రీభరత్‌ను ఉక్కు అధికారుల సంఘం (సీ) ప్రతినిధులు శుక్రవారం నగరంలో కలిశారు. ప్రస్తుతం స్టీల్‌ప్లాంట్ పరిస్థితిని వివరించారు. ప్లాంట్ ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ఆర్థిక సహాయంగా ఐదు వేల కోట్లను ప్రిఫరెన్షియల్ షేర్లుగా అందజేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగినంత సహాయం చేయాలని కోరారు. విద్యుత్ బిల్లుల చెల్లింపునకు కొంత గడువు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌కు అన్ని విధాల సహాయ, సహకారాలు అందించాలని విన్నవించారు. కార్యక్రమంలో సీ అధ్యక్షుడు చంద్రరావు, ప్రధాన కార్యదర్శి కేవీడి.ప్రసాద్, ప్రతినిధులు ఉన్నారు.


ఎంపీ శ్రీభరత్‌ను అభినందిస్తున్న సీ అధికారులు

అనకాపల్లి ఎంపీని కలిసిన బీజేపీ నేతలు


ఎంపీ సీఎం రమేశ్‌తో కరణంరెడ్డి నరసింగరావు, బీజేపీ నాయకులు

గాజువాక, జూన్ 14: అనకాపల్లి ఎంపీగా ఎన్నికైన సీఎం రమేష్‌ను గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు నేతృత్వంలో నాయకులు శుక్రవారం నగరంలో కలిశారు. గాజువాకలో ప్రధాన సమస్యలను విన్నవించారు. స్టీల్‌ప్లాంట్ వీవీపీ స్కూల్‌ను కొనసాగించాలని కోరారు. గాజువాకను త్వరలో సందర్శిస్తానని ఎంపీ పేర్కొన్నారు. నాగేశ్వరరావు, పరమేశ్వరరావు, సురేంద్ర తదితరులు ఎంపీని కలిసిన వారిలో ఉన్నారు.

'ఉక్కు పరిరక్షణకు తీర్మానం చేయాలి'

కూర్మన్నపాలెం, జూన్ 14: సీఎం చంద్రబాబు నాయుడు తొలి కేబినెట్ సమావేశంలో విశాఖ ఉక్కు పరిరక్షణ అంశంపై తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ కోరారు. కూర్మన్నపాలెం జరుగుతునన రిలే నిరాహార దీక్షల్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ యాజమాన్యం ఉక్కు కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం భావ్యంకాదన్నారు. మరో నేత వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16 వేలకుపైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్టే స్టీలుప్లాంట్‌లో ఖాళీగా ఉన్న ఏడు వేల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. నీరుకొండ రామచంద్రరావు ఉక్కు ఉత్పత్తులను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కాంట్రాక్టు కార్మికుడు మృతి

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 14: స్టీల్‌ప్లాంట్ ప్రధాన గేటు ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉక్కు కాంట్రాక్టు కార్మికుడు చికిత్స పొందుతూ మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అగనంపూడికి చెం దిన పెటకొటి సంజీవరావు (39) బ్లాస్ట్‌ఫర్నేస్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తూ 12వ తేదీన సాయంత్రం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనక నుంచి కారు బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో సంజీవరావ తీవ్రంగా గాయపడడంతో నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతిచెందారు.


సంజీవరావు మృతదేహం

రహదారుల మెరుగుకు కృషి

అక్కిరెడ్డిపాలెం, జూన్ 14: హరిజన జగ్గయ్యపాలెం, మాజీ సైనికుల కాలనీలలో శుక్రవారం 69 వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పర్యటించారు. మాజీ సైనికుల కాలనీలో రహదారిపై నిలిచిపోయిన మురుగు నీటిని పరిశీలించి, రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. పి.అప్పారావు, ఎం.ఆనంద్, వి.గోపి తదితరులు పాల్గొన్నారు.


రహదారులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

ఖోఖో విజేత అక్కిరెడ్డిపాలెం హైస్కూల్


విజేతలతో పాఠశాల హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయులు

అక్కిరెడ్డిపాలెం, జూన్ 14: జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో అక్కిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాల జట్లు విజేతలుగా నిలిచాయి. గోపాలపట్నంలో శుక్రవారం జరిగిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా విజేతలను వ్యాయామ ఉపాధ్యాయుడు మహ్మద్ ఇస్మాయిల్‌ను జిల్లా క్రీడాభివృద్ధి అధికారులు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

అక్కిరెడ్డిపాలెం, 14: అనారోగ్యంతో మృతిచెందిన కొల్లి వెంకటరమణారెడ్డి కుటుంబాన్ని శుక్రవారం కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, వేమన సంఘ సభ్యులు పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. దూడ పాపారావు, కొల్లి పెంటయ్యరెడ్డి, కాకి అప్పలరెడ్డి, నీలాపు అప్పలరెడ్డి పాల్గొన్నారు.

దుర్గాలమ్మ రోడ్డులో ఆక్రమణల తొలగింపు



ఫుట్‌పాత్‌పై ఆక్రమణలు తొలగిస్తున్న పోలీసులు

పూర్ణామార్కెట్, జూన్ 14: పూర్ణామార్కెట్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లన్నీ వ్యాపారుల గుప్పిట్లో ఉన్నాయి. కొత్తగా నిర్మించిన ఆర్టీసీ బస్టాప్‌లను వ్యాపారులు ఆక్రమించారు. ఈ స్థితిలో ఎట్టకేలకు టుటౌన్ ట్రాఫిక్ పోలీసులు వీటి నిరోధానికి శుక్రవారం చర్యలకు దిగారు. బారెక్స్ రోడ్డు వైపు మెయిన్ రోడ్డు ఇరువైపులా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి బీరువాలు తయారీ, అమ్మకందారుల సామగ్రిని తొలగించారు. ఈ డ్రైవ్‌లో టుటౌన్ ట్రాఫిక్ ఎస్‌ఐతో పాటు పోలీసులు ఉన్నారు.



కేక్ కట్ చేసి లబ్ధిదారులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



చంద్రబాబు ఫ్లెక్సీకి స్వీట్స్ తినిపిస్తున్న నాయకులు, అభిమానులు

రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం

- డీఎస్సీ, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు తదితర వాటిపై సంబరాలు
- చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

డాబాగార్డెన్స్, జూన్ 14: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు సంక్షేమ పథకాల హామీలను అమలు చేస్తూ సంతకాలు చేయడం హర్షణీయమని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. డాబాగార్డెన్స్ కృష్ణాగార్డెన్స్ కార్యాలయంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్, లబ్ధిదారులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూఇచ్చిన ముఖ్యమైన హామీలు అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు చర్యలు తీసుకోవడంపై ధన్యవాదాలు తెలిపారు. డీఎస్సీపై చంద్రబాబు తొలి సంతకం చేయడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తికానుందన్నారు. విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యాపారులకు గత ప్రభుత్వంలో ఉన్న ఇబ్బందులు ఉండవన్నారు. రాష్ట్రమంత్రివర్గం కూర్పు అద్భుతంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటనునిలబెట్టుకుంటానని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

మాట తప్పని మడమ తిప్పని నేత చంద్రబాబు

మహారాణిపేట: ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే కీలకమైన పథకాల అమలుపై సంతకాలు చేపట్టి చంద్రబాబు నాయుడు మాటతప్పని నాయకుడిగా నిలిచారని టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు.

అనంతరంఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఐదు సంక్షేమ పథకాలు తక్షణం అమలు చేసేలా సంతకాలు చేసి అన్ని వర్గాలకు మేలు చేశారన్నారు. దీంతో రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమైందన్నారు. తిరుపతి దేవస్థానంలో భక్తుల అన్న ప్రసాదం కూడా నాణ్యత లేకుండా చేసిన ఘనుడు జగన్ అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉరుకూటి నారాయణరావు, బి. రాజశేఖర్, బుడమూరు గోవింద్, గోడి నరసింహాచారి, కేదారి లక్ష్మి, కార్యకర్తలు తదితదితరులు పాల్గొన్నారు.

ప్యాకర్స్, మూవర్స్‌లో అక్రమాల నియంత్రణకు చర్యలు

ది వైజాగ్ ప్యాకర్స్, మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరరావు



మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

అక్కయ్యపాలెం, జూన్ 14: ప్యాకర్స్, మూవర్స్ ముసుగులో జరుగుతున్న అనధికారిక కార్యకలాపాల నియంత్రణకు ది వైజాగ్ ప్యాకర్స్, మూవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చర్యలు తీసుకుంటున్నట్టు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.సుందరరావు, కె.సూకేష్ తెలిపారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. తమ అసోసియేషన్ 2022లో ప్రారంభమైందని చెప్పారు. కొంతమంది ప్యాకర్స్, మూవర్స్ ముసుగులో కొన్ని రకాల అనధికారిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వీటిపై నోటీసులు జారీ చేశామన్నారు. వినియోగదారులు తమకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తమ అసోసియేషన్ సభ్యుల ద్వారా ఇళ్ల సామగ్రి రవాణా చేసుకోవాలని సూచించారు. తద్వారా అనధికార వ్యాపారం చేస్తున్న వారిని కట్టడి చేయడంలో తమకు సహకరించేందుకు దోహదపడుతుందన్నారు. తమ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకునేందుకు ఆసక్తిగల వారు 99491 24137 ఫోన్‌లో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డేటి సత్తిబాబు, కోరుబిల్లి ఈశ్వరరావు, కోశాధికారులు సీహెచ్ శ్రీకాంత్, ప్రమోద్‌రెడ్డి, సతీష్, అదనపు కార్యదర్శులు రవీంద్ర నాయర్, ఇల్లా రమేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ న్యాప్ కిన్ మెషిన్ వితరణ



కెమికల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు మెషిన్‌ను అందజేస్తున్న ప్రతినిధులు

కంచరపాలెం, జూన్ 14: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాలలో చదువుచున్న బాలికల సౌ కర్యార్థం రూ.35 వేల విలువ గల శానిటరీ న్యాప్ కిన్ మెషిన్‌ను అమెజాన్ ఇండియా, సీ 3 ఇండియా సంస్థలు వితరణగా సమకూర్చాయి. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణకు శుక్రవారం సంస్థ ప్రతినిధులు రాజీవ్,నరేంద్ర, డి.పూర్ణాంద్ ఈ మెషిన్‌ను అందజేశారు. కళాశాలలో చదువుచున్న 450 మంది బాలికల రుతు క్రమ పరిశుభ్రతకు న్యాప్‌కిన్‌లు తయారుచేసి వినియోగించనున్నారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ ప్రతినిధులు విద్యార్థులు జెండర్ సెన్సిటైజేషన్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. బీవీ లక్ష్మణరావు, వీ శ్రీకాంత్‌తో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో విజయవంతంగా ఎన్నికల నిర్వహణ : కలెక్టర్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న అధికారులు

సిరిపురం, జూన్ 14 : జిల్లాలోని అందరి అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ మల్లికార్జున అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యులైన అధికారులు, సిబ్బందికి శుక్రవారం సాయంత్రం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఏరీనాలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు సీపీ రవిశంకర్, జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, తదితరులు ఎన్నికల అధికారులు సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం ఉద్యోగులకు జిల్లా యంత్రాంగం తరఫున అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

ఎంపీ శ్రీభరత్‌కి అభినందనలు



ఎంపీ శ్రీభరత్‌కి పుష్పగుచ్ఛం అందచేస్తున్న నజీర్

సీతమ్మధార, జూన్ 14: విశాఖ ఎంపీ శ్రీభరత్‌ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గొంప ధర్మారావు, వీర్రాజు, మహమ్మద్ గౌష్, కాలేశా, మహ్మద్ మహమత్తుల్లా, షేక్ యా సిన్‌పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి

- పోర్టు చైర్మన్‌తో చర్చించిన దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ



పోర్టు చైర్మన్ అంగముత్తుతో ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్/ జ్ఞానాపురం జూన్ 14: విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని పోర్టు పరిసర ప్రాంతాల్లో కాలుష్య నివారణపై తగిన చర్యలు తీసుకోవాలని పోర్టు చైర్మన్ డా. మాదయ్యన్ అంగముత్తును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను కలిసి కాలుష్యంతో తలెత్తుతున్న ఇబ్బందులపై చర్చించారు. ప్రత్యేక దృష్టిసారించి త్వరితగతిన కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కొబ్బరితోట ప్రాంతం నుంచి పెరిరోడ్డు వరకు ఆధునికీకరించి కాలువకు ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని, సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని కోరారు. కాలుష్య నియంత్రణకు తీసుకునే చర్యలకు తాను పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పోర్టు ప్రాంతంలోని బొగ్గు నిల్వలపై పరదాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వంశీకృష్ణను సత్కరించారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

- నిరుద్యోగ పోరాట సమితి హర్షాతిరేకాలు

సీతంపేట: ముఖ్యమంత్రిగా మెగా డిఎస్సీపై తొలి సంతకం చేయడాన్ని స్వాగతిస్తూ చంద్రబాబునాయుడు చిత్ర పటానికి ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మత్రివేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిరుద్యోగ యువతతో కలిసి ఈ కార్య క్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం చేయలేని పనిని తెలుగుదేశం ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు కొల్లూరి రూప, ప్రదీప్, సేనాపతి సన్యాసి నాయుడు, సత్యనారాయణ, వియ్యపు ఎర్రాజి, మణికంఠ, యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన శాప్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు



జిమ్నాస్టిక్ చిన్నారులతో అతిథులు, డీఎస్‌డీవో

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూన్ 14: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు శుక్రవారం ముగిశారు. బీచ్‌రోడ్డు పాండురంగపురంలోని డీఎస్ఏ ఇండోర్ హాల్లో జరిగిన ముగింపు కార్యక్రమానికి ద్రోణాచార్య అవార్డీ ఐ. వెంకటేశ్వరరావు, ద ఒలింపిక్ సంఘం విశాఖ కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా వివిధ క్రీడాంశాలలో శిక్షణ పొందిన చిన్నారులకు ధ్రువపత్రాలు, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గ్యాలియట్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 14 క్రీడాంశాలలో జరిగిన శిబిరాలలో 8నుంచి 14 ఏళ్లలోపు చిన్నారులు పాల్గొని తర్ఫీదు పొందారని తెలిపారు.

'కూటమి'ది చేతల ప్రభుత్వం

- సంక్షేమ పథకాల అమలుపై జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్



సీతంపేట, జూన్ 14: ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే నిరుద్యోగ యువతకు మేలు చేకూర్చేలా డీఎస్సీపై తొలి సంతకం, అలాగే, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర నిర్ణయాలు తీసుకుని తనది చేతల ప్రభుత్వంగా చంద్రబాబు నాయుడు నిరూపించారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. అన్నింటికంటే ప్రధానంగా ముఖ్యమంత్రి కార్యాలయమంటే ప్రజలు కనిపించని, ప్రజల మాట వినిపించని గోడల నుంచి బయటకు తీసుకువచ్చే రీతిలో సామాన్యుల మధ్య చంద్ర బాబు బాధ్యతలు తీసుకోవడం ద్వారా నిజమైన ప్రజాసేవకుడినని నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. దేశంలోని రాజకీయ, సినీ ప్రముఖులు, కేంద్రమంత్రులు ప్రమాణ స్వీకారోత్సవానికి రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉత్తరాంధ్రలో అసైన్డ్ భూములను సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జవహర్‌రెడ్డి కొట్టి వేయడంపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారన్నారు. జగన్ పూర్తిగా ఉత్తరాంధ్రను కొండలను పిండి చేశారని, భూములను కబ్జా చేశారన్నారు. ఈ నేపథ్యంలో భూ అక్రమాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక విశాఖ నగరంలోని దసపల్లా, హయగ్రీవ్, ఎన్‌సీసీ భూ అక్రమాలపైనా దృష్టి పెట్టాని కోరుతున్నామన్నారు. జగన్ బొమ్మలున్నా, చదువుకునే పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఇతర వస్తువులు పంపిణీ విషయంలో అభ్యంతరం వ్యక్తంచేయకపోవడం కూటమి గొప్పతనమని కొనియాడారు. ఉత్తరాంధ్ర భూఅక్రమాలపై చంద్రబాబు విచారణ జరపించాలని కోరారు.

జాబ్‌మేళాలో 160 మంది ఎంపిక

కంచరపాలెం, జూన్ 14 : జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 417 నిరుద్యోగ యువత పాల్గొన్నారు. వీరికి ఉపాధికల్పనాధికారుల పర్యవేక్షణలో మేళాలో పాల్గొన్న 13 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రతిభ, అర్హతల ఆధారంగా 160 మందిని ప్రాథమిక ఎంపిక చేసినట్టు అధికారులు సీహెచ్. సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. వీరికి త్వరలో జాయినింగ్ ఆర్డర్స్‌ను అందజేయనున్నారు. కాగా, జాబ్‌మేళాలో భాగంగా అధికారులు, కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

అనిత... అరుదైన ఘనత

... 5వ పేజీ తరువాయి

పనిచేశారు. 1983లో భీమిలి నుంచి టీడీపీ తరఫున గెలిచిన పూసపాటి ఆనంద గజపతిరాజు విద్యా మంత్రిగా పనిచేశారు. 1989లో భీమిలి నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచిన ఆర్ఎస్‌డీపీ అప్పలనరసింహరాజు ఆబ్కారీ శాఖా మంత్రిగా పనిచేశారు. అయితే మొట్ట మొదటిసారి జిల్లాకు హోం మంత్రి పదవి లభించింది.

విషయ పరిజ్ఞానం...

వంగలపూడి అనిత ఉపాధ్యాయినిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి తొలిసారి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో పోటీ చేసి ఓటమి చవిచూసిన ఆమె... ఈసారి పాయకరావుపేట నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. రెండు రోజుల క్రితం కొలువుతీరిన కొత్త ప్రభుత్వంలో మంత్రిగా స్థానం దక్కించుకున్నారు. ఉపాధ్యాయినిగా పనిచేయడం ఆమెకు కలిసొచ్చింది. సామాజిక, రాజకీయ అంశాలపై ఆమెకు చక్కటి అవగాహన ఉంది. విషయ పరిజ్ఞానంతో సూటిగా మాట్లాడగలరు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న ఆమెను గత వైసీపీ ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలని యత్నించినా వెనక్కి తగ్గలేదు. ధైర్యంతో ముందడుగు వేశారు. వైసీపీ అరాచకాలు, పాలనాపరమైన వైఫల్యాలను గట్టిగా నిలదీశారు. ఎస్సీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమెపై వైసీపీ ప్రభుత్వం అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి భయపెట్టే ప్రయత్నం చేసినా ఆమె ఏమాత్రం జంకలేదు. అనిత పోరాట పటిమను గుర్తించిన టీడీపీ అధిష్ఠానంహోం మంత్రిగా బాధ్యతలు అప్పగించిందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

చెరువును కప్పేశారు

... 5వ పేజీ తరువాయి

మారి పైడితల్లమ్మ గుడి మీదుగా శాలోడి చెరువును దాటుకుంటూ గంభీరం రిజర్వాయర్‌కు వెళుతుంది. ఆ ప్రవాహం వెళ్లే భూములన్నీ ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో ఉన్నాయి. ఇదే క్రమంలో సర్వే నంబరు 319/1లో ఎనిమిది ఎకరాల శాలోడి చెరువు కూడా ఉంది. అది గెడ్డవాగు కిందే ఉంది. దీనికి చుట్టుపక్కల భూములు కొనుగోలు చేసిన కొందరు రియల్టర్లు చెరువుపై కన్నేశారు. దీనిని ఆక్రమించుకోవడానికి నాలుగేళ్లుగా యత్నిస్తున్నారు. రాత్రివేళల్లో మట్టిని తీసుకువచ్చి చెరువును కప్పేయడం ప్రారంభించారు. స్థానికులు కొందరు గమనించి అధికారులకు ఫిర్యాదు చేశారు. తాత్కాలికంగా పనులు ఆపినా, ప్రక్రియ మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారు. ఇలా చెరువును సగం వరకు పూడ్చేశారు. గర్భం లేకుండా చేశారు. చుట్టు పక్కల భూమితో సమానంగా దానిని మార్చేశారు. ఇప్పుడు ఆ చెరువును రెండు భాగాలుగా చేసి అటు కొంత, ఇటు కొంత కలిపేసుకోవడానికి మధ్య నుంచి ప్రహరీ కోసం గోడ నిర్మాణం చేపట్టారు. ఇది భారీఎత్తున జరుగుతోంది. ఈ భూముల్లో లేఅవుట్ వేయడానికి ఓ రియల్ ఎస్టేట్ సంస్థ వీఎంఆర్‌డీఏకు కూడా దరఖాస్తు చేసింది. ఈ పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లో కొందరు ఆక్రమణదారులు ఉన్నారు. వారిని కూడా రియల్టర్లు బెదిరిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారినందున, కొత్త అధికారుల కోసం అంతా ఎదురుచూస్తున్నారు. ఇదే అదనుగా భావించిన రియల్టర్లు అంతా కూడ బలుక్కొని గోడ నిర్మాణం వేగవంతం చేశారు. దీనిపై గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే దీనిపై రెండుసార్లు ఫిర్యాదు చేశామని, స్థానిక రెవెన్యూ అధికారులు గొడవలు పడవద్దని సర్దిచెబుతున్నారే తప్ప ఆక్రమణలను తొలగించడం లేదని ఆరోపిస్తున్నారు. దీనిపై వివరణ కోరేందుకు వీఆర్‌ఓ వరలక్ష్మికి ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు. రియల్టర్ల వద్ద డబ్బులు తీసుకొని రిటైర్డ్ వీఆర్‌ఓ ఒకరు రికార్డులు మార్పించేశారని ప్రచారం జరుగుతోంది. దీనిపై జిల్లా అధికారులు విచారణ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

హైవేపై దారిదోపిడీలు!

... 5వ పేజీ తరువాయి

సెల్‌ఫోన్ లాక్కొనేందుకు యత్నించారు. ఆయన వెంటనే అప్రమత్తమై గట్టిగా అరవడంతో అక్కడి నుంచి పరారయ్యారు.

నగరంలో ఈ తరహా ఘటనలు పెరిగిపోతున్నాయి. శివారు ప్రాంతాలతోపాటు నగర నడిబొడ్డున జాతీయ రహదారిపైనే ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకోవడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. నగరంలో కొంతమంది ఆకతాయిలు గ్రూపులుగా ఏర్పడి అర్ధరాత్రి సమయంలో దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం ప్రధానంగా పెందుర్తి-ఆనందపురం జాతీయ రహదారిపైనా, అలాగే ఆనందపురం నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ, నగర పరిధిలో అక్కయ్యపాలెం జంక్షన్ నుంచి కంచరపాలెం జంక్షన్ మధ్య ప్రాంతాలను ఎంచుకుంటున్నారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది యువకులు అర్ధరాత్రి వేళ లారీలను ఆపి డ్రైవర్, క్లీనర్లను కొట్టి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌లు, నగదు లాక్కొన్న సంఘటనలు పలుమార్లు జరిగాయి. ఈ విధంగా జాతీయ రహదారిపై లారీలను ఆపి దారిదోపిడీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు కొన్నాళ్ల కిందట అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నగర పరిధిలో విషయానికి వస్తే అక్కయ్యపాలెం జంక్షన్ నుంచి కంచరపాలెం జంక్షన్ వరకూ జాతీయ రహదారికి ఇరువైపులా పలుచోట్ల గుబురుగా చెట్లు ఉన్నాయి. రాత్రివేళ ఆయా చెట్ల వద్ద చీకటిగా ఉంటుంది. అలాంటిచోట్ల కొంతమంది దొంగలు, ఆకతాయిలు దారికాసి అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా వెళ్లేవారిని అడ్డుకుని, ఎదురు తిరిగితే దాడి చేసి మరీ వారి వద్ద నుంచి సెల్‌ఫోన్‌లు, నగదు, విలువైన వస్తువులు వంటివి గుంజుకుపోతున్నారు. ఈ తరహా సంఘటనలు తరచూ జరుగుతున్నందున పోలీసులు సీరియస్‌గా దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు. నగర నడిబొడ్డున జాతీయ రహదారిపైనే భద్రత లేకపోతే ఎలాగని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఆయా ప్రాంతాలను కవర్ చేసేలా రాత్రి పూట జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

జవహర్‌రెడ్డి భూదందాపై ఫోకస్

... 5వ పేజీ తరువాయి

ఆయన బినామీలుగా ప్రచారం జరుగుతున్న త్రిలోక్, సుభాష్‌లు రైతులతో ఒప్పందాలు చేసుకుని ఎకరాకు రెండు లక్షల నుంచి రూ.ఐదు లక్షల వరకు అడ్వాన్స్ ఇచ్చారు. గత ఏడాది డిసెంబరు 18న డి.పట్టా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి జీవో 596 విడుదలైంది. ఆ తరువాత కొద్దిరోజులకే జిల్లా అధికార యంత్రాంగం ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్లు మంజూరుచేయడం మొదలెట్టింది. దాంతో బినామీలు ఒక్కొక్క గ్రామంలో రైతుల నుంచి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. జిల్లాలో 700 ఎకరాలకు ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్లు జారీచేశామని కలెక్టర్ మల్లికార్జున ప్రకటించారు. ఇలా అనుమతులు వచ్చిన భూముల్లో మెజారిటీ వాటా త్రిలోక్, సుభాష్‌లు కొనుగోలు చేశారు. గండిగుండం, రామవరం, మామిడిలోవ, శొంఠ్యాం, గిడిజాల, అన్నవరం, నేరేళ్లవలస తదితర గ్రామాల్లో జవహర్‌రెడ్డి బినామీలు భూములు కొనుగోలు చేశారు. దీనిపై ఒక నివేదిక రూపొందించి తమ అధినేత చంద్రబాబు నాయుడుకు అందజేయాలని టీడీపీనేతలు నిర్ణయించారు. అలాగే, వైసీపీ ఓటమిపాలై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి దీర్ఘకాలిక సెలవులో వెళ్లినా త్రిలోక్, సుభాష్‌లు మాత్రం ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల్లో అడ్వాన్స్‌లు ఇచ్చి అగ్రిమెంట్లు చేసుకున్న రైతులను కలిసి రిజిస్ట్రేషన్లు చేయాల్సిందిగా ఒత్తిడి తీసుకువస్తున్నట్టు తెలిసింది. కొత్త ప్రభుత్వంలో అధికారుల బదిలీలు జరిగేలోగా రిజిస్ట్రేషన్లు అయ్యేలా చూడాలని సబ్ రిజిస్ట్రార్‌లను కోరుతున్నారు. ఇప్పటివరకూ జవహర్‌రెడ్డి కనుసన్నలలో పనిచేసే సబ్ రిజిస్ట్రార్లు ఇకపైకూడాఅలాగే నడుచుకుంటారాలేక పద్ధతి మార్చుకుంటారా?...అనేది చూడాలి.

పల్లాకు కీలక పదవి?

... 5వ పేజీ తరువాయి

అనుబంధం ఉంది. తండ్రి సింహాచలం కార్మిక సంఘం టీఎన్‌టీయూసీ నాయకుడు. గాజువాక సర్పంచి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. విశాఖ-2 ఎమ్మెల్యేగా 1994-1999 వరకు చేశారు. పల్లా శ్రీనివాస్ ఆ తరువాత రాజకీయాల్లో వచ్చారు. చిరంజీవి ప్రారంభించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి 2009లో విశాఖ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో గాజువాక ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో జరిగిన ముక్కోణపు పోటీలో పవన్‌కళ్యాణ్, తిప్పల నాగిరెడ్డిలతో గాజువాక నుంచి తలపడ్డారు. 2024లో మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై పోటీ చేసి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ (95,235 ఓట్లు)తో గెలుపొందారు.

జిల్లాలో 1,65,432 పెన్షనర్లు

... 5వ పేజీ తరువాయి

రూపాయలు పెన్షన్ అందిస్తుండగా, వచ్చే నెల నుంచి నాలుగు వేలు ఇవ్వనున్నారు. ఈ 11 కేటగిరీలకు చెందిన పెన్షనర్స్ 1,40,218 ఉన్నారు. అలాగే, వివిధ ప్రతిభావంతులకు ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్‌ను మూడు వేల నుంచి ఆరు వేలకు పెంచారు. వీరు 21,660 మంది ఉన్నారు. లెప్రసీతో బాధ పడే రోగులకు ప్రస్తుతం మూడు వేలు అందిస్తుండగా, ఈ మొత్తాన్ని ఆరు వేలకు ప్రభుత్వం పెంచింది. ఇంకా పూర్తిస్థాయి వైకల్యంతో బాధపడే వారికి ప్రస్తుతం రూ.3 వేలు ఇస్తుండగా, రూ.15 వేలు అందించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే, మంచం, వీల్‌చైర్‌కు పరిమితమైన పక్షవాతం బాధితులకు ప్రస్తుతం ఐదు వేలు పెన్షన్ అందిస్తుండగా, ఈ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచారు. తీవ్రమైన వెన్ను సంబంధిత సమస్యలతో బాధపడేవారికి, ప్రమాద బాధితులకు ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్‌ను రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. కిడ్నీ, లివర్, హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకున్న రోగులు, కిడ్నీ సమస్యతో డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తున్న వారికి ప్రస్తుతం ఐదు వేలు అందిస్తుండగా, వచ్చే నెల నుంచి రూ.10 వేలు చెల్లించనున్నారు.ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు, సికిల్‌సెల్ ఎనీమియా, తల సీమియా, తీవ్రమైన హీమోఫీలియాతో బాధపడే వారికి ప్రస్తుతం ఇస్తున్న పది వేలు కొనసాగనున్నది.

17న లక్ష్మీ నృసింహస్వామి కల్యాణం

భీమునిపట్నం, జూన్ 14 : పట్టణంలోని సౌమ్య గిరి పై వెలసిన శ్రీలక్ష్మీ నృసింహస్వామి వార్షిక కల్యాణం ఈనెల 17న నిర్వహించనున్నట్టు ఆలయ వంశపారంపర్య అర్చకుడు రొంపిచర్ల సింగరాచార్యులు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి సోమవారం సాయంత్రం 6 నుంచి స్వామివారి కల్యాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

రోడ్డు పక్కన మురుగుతో అవస్థలు



ఆరిలోవ, జూన్ 14 : హనుమంతవాక జంక్షన్‌లో కాలువ నుంచి వాడుక నీరు పొంగి పొర్లుతుండడంతో పాదచారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వారం రోజులుగా ఈ పరిస్థితి ఉన్నా..ఎవరూ పట్టించుకోవడం లేదు. పారిశుధ్య కార్మికులు మురుగు నీటిని పక్కకు మళ్లించే ప్రయత్నం గాని, కాలువలో పేరుకుపోయిన డెబ్రిస్‌ను తొలగించే పనులు గాని చేయడం లేదు. ప్రధాన జంక్షన్ కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు చేస్తుంటాయి. అధికారులు తక్షణమే స్పందించి కాలువలో పూడికతీతకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'ప్రభుత్వ కార్యాలయాల్లో చంద్రబాబు ఫొటో పెట్టాలి'

కొమ్మాది, జూన్ 14 : అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అధికారులు వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటోలు ఏర్పాటు చేయాలని టీడీపీ విశాఖపట్నం అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటికీ కొందరు అధికారులు కార్యాలయాల్లో ఇంకా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫొటోలను ఉంచారన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నూతన ముఖ్యమంత్రి ఫొటోలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

జూపార్కులో ఆకట్టుకుంటున్న సీతాకోక చిలుక ఫొటో ఫ్రేమ్



సీతాకోక చిలుకల మోటు వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఫ్రేమ్

ఆరిలోవ, జూన్ 14 : నగరంలోని జూపార్కులో సీతాకోక చిలుకల మోటు వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఫ్రేమ్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. జూకు వచ్చిన పర్యాటకుల్లో ఎక్కువ శాతం మంది ఇక్కడ ఫొటోలు తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇక్కడ సీతాకోక చిలుక ఆకారంలో సుమారు ఏడు అడుగుల ఫొటో ఫ్రేమ్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. సందర్శకులు కుటుంబ సమేతంగా ఇక్కడ ఫొటోలు దిగుతున్నారు.

నిరుద్యోగుల్లో ఆనందం : ప్రణవ్

ఎంవీపీ కాలనీ, జూన్ 14 : ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతుందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టి మొదటి హామీ నెరవేర్చారన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీకి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.

సినిమా గైడ్

- **మహారాజ :** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), తాతా (తగరపువలస)
- **మ్యూజిక్ షాపు మూర్తి:** రమాదేవి, విశేష్ (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **హరోం హర :** శ్రీరామ, శారద, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), రాములమ్మ (తగరపువలస)
- **సత్యభామ :** సంగం, శ్రీకన్య (గాజువాక)
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** వెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **గం గం గణేశా :** వెంకటేశ్వర, శ్రీకన్య (గాజువాక)
- **భజే వాయు వేగం :** శ్రీవెంకటేశ్వర, మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 35,టమాటా 50, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 40, పచ్చిమిర్చి 52, కాకరకాయలు 48, బీరకాయలు 48, ఆనపకాయలు 28, కాలీఫ్లవర్ 42, క్యాబేజ్ 24, క్యారెట్ 32, దొండకాయలు 32, బంగాళా దుంపలు 32, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 64, అల్లం (పాతది) 170, బరబటి 60, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 135, పొటల్స్ 38, కీరదోస 32, కాప్సికమ్ 72, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 42, కంద 60, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 128
ఫారం ధర	-- 148
విత్ స్కిన్	-- 266
స్కిన్‌లెస్	-- 276

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..

టీడీపీలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు : వెలగపూడి



క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఎంవీపీ కాలనీ, జూన్ 14 : టీడీపీలో అంకితభావంతో పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి లభించిన నేపథ్యంలో ఎంవీపీ కాలనీలోని తన కార్యాలయం వద్ద ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరానికి చెందిన పల్లా శ్రీనివాసరావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో జోన్ 1 మీడియా కో ఆర్డినేటర్ పోతనరెడ్డి, నాయకులు కాళ్ల శంకర్, గొలగాని పోలరావు, తెలుగు మహిళలు పాల్గొన్నారు. కాగా 17,18 వార్డుల్లోని తోపుడు బండ్ల వ్యాపారులు వెలగపూడిని సన్మానించారు. చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వామిని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి పూర్తి అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న ఎమ్మెల్యే గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి దర్శనం తరువాత ఆలయ పండితులు వేదాశీర్వచనాలివ్వగా ఈవో శాలువతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు.

ఎమ్మెల్యే వెలగపూడికి సత్కారం

విశాలాక్షినగర్ : ఎమ్మెల్యే వెలగపూడిని ఆయన క్యాంపు కార్యాలయంలో 9వ వార్డు పరిధిలోని జోడుగుళ్లపాలేనికి చెందిన టీడీపీ నాయకుడు గరికిన నూకరాజు ఆధ్వర్యంలో మత్స్యకారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు జోడుగుళ్లపాలెంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో చిన్నారావు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు : డీఈఓ



శిక్షణలో మాట్లాడుతున్న డీఈఓ చంద్రకళ

సింహాచలం, జూన్ 14 : ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకోవడం ద్వారా నూతన ఆవిష్కరణలకు ఆస్కారం ఉంటుందని డీఈఓ ఎల్. చంద్రకళ అన్నారు. శుక్రవారం ఆమె అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుల ఓరియెంటేషన్ శిక్షణలో మాట్లాడారు. ఉపాధ్యాయులు జీవశాస్త్ర విషయాల పట్ల మరింతగా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ద్వారా విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని చెప్పారు. విద్యాశాఖ ఆర్‌జేడీ విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ శాస్త్ర విద్య సమాజాభివృద్ధికి దోహదపడుతుందని, అధ్యాపకులు ఎప్పటికప్పుడు తాము బోధించే అంశాల్లో కొత్త విషయాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ శిక్షణకు అడవివరం హైస్కూల్ హెచ్‌ఎం ఇమంది పైడిరాజు అధ్యక్షత వహించగా, జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 250 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

23వ వార్డులో అక్రమంగా భవన నిర్మాణం

- అటువైపు కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు
- ప్రభుత్వం మారినా.. మారని యంత్రాంగం తీరు

మద్దిలపాలెం, జూన్ 14 : ప్రభుత్వం మారినా టౌన్ ప్లానింగ్ అధికారులకు వైసీపీ కార్పొరేటర్లపై ప్రేమ తగ్గలేదు. వార్డుల్లో కార్పొరేటర్ల అక్రమ భవన నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారు. ఇందుకు 23వ వార్డులో జరుగుతున్న తతంగమే ఉదాహరణ. ఇక్కడ కార్పొరేటర్ గుడ్ల విజయసాయి భర్త గుడ్ల సత్యారెడ్డి పదుల సంఖ్యలో భవన నిర్మాణాలు చేపట్టారు. నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్స్ విడిచిపెట్టి పనులు చేపట్టాలి. కానీ కొన్ని నిర్మాణాల్లో ఆయన ఎటువంటి సెట్ బ్యాక్స్ విడిచిపెట్టడం లేదు సరికదా అదనపు అంతస్తులు సైతం నిర్మిస్తున్నారు. అడ్డగోలుగా చేపడుతున్న నిర్మాణాల వైపు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కన్నెత్తి కూడా చూడడం లేదు. మద్దిలపాలెం శివాలయం వీధిలో ఆయన జీ ప్లస్-2 ప్లాన్ తీసుకుని జీప్లస్-3 నిర్మాణం చేపట్టారు. అదనపు అంతస్తు నిర్మించడమే కాకుండా సెట్ బ్యాక్ కూడా విడిచి పెట్టలేదు. టౌన్‌ప్లానింగ్ అధికారులు మాత్రం ఆ నిర్మాణంపై వల్లమాలిన ప్రేమ చూపిస్తున్నారు.సుమారు 1500 అడుగుల శ్లాబ్ ఏరియా ఉండగా ఒక్క అడుగు మాత్రమే రంధ్రం పెట్టి స్వామిభక్తి చాటుకున్నారు. ఇతరుల నిర్మాణాలైతే శ్లాబ్ తొలిగించే సిబ్బంది ఆయన నిర్మాణంపై చిన్న రంధ్రం పెట్టి వదిలేయడాన్ని స్థానికులు ఆక్షేపిస్తున్నారు. కాగా వార్డులో ఎవరు నిర్మాణాలు చేపట్టినా శ్లాబ్ ఏరియాను అడుగుల్లో కొలిచి అడుగుకు రూ. వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు సత్యారెడ్డి తీసుకుంటారన్న ఆరోపణలున్నాయి. డబ్బులు ఇవ్వని నిర్మాణాలపై టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో బెదిరింపులకు పాల్పడుతుంటారని చెబుతున్నారు.



అక్రమ భవన నిర్మాణం (ఇన్‌సెట్) టౌన్ ప్లానింగ్ సిబ్బంది పెట్టిన రంధ్రం

సంగివలస ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం



సంగివలసలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

తగరపువలస, జూన్ 14 : సంగివలస ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 51 మంది దాతలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సీఈఓ డా. చంద్రశేఖర్‌రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమాదేవి, భాగ్యలక్ష్మి, రక్తనిధి కేంద్రం ప్రొఫెసర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్ : రక్త దానం చేస్తే ప్రాణ దానం చేసినట్టేనని రుషికొండ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్ ఆచార్య కేఎస్ బోస్ అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 72 మంది దాతలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఎస్. రజని, పీవీ మోహిని, హెచ్‌ఓడీ నాగరాజు, శేషగిరిరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

సింహాచలం, జూన్ 14 : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం నిర్వహణలో ఉన్న ఎస్‌డీఎస్ హైస్కూల్ విద్యార్థులకు ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి శుక్రవారం నోట్ పుస్తకాలు అందజేశారు. పాఠశాలకు చెందిన 2002- 03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మాస్టర్ ఈకె స్పిరిట్యువల్ సేవా సంస్థ, మరికొందరు యువకుల ఆర్థిక సాయంతో వీటిని అందించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారి పద్మనాభరాజు, స్కూల్ హెచ్‌ఎం భాను, సంస్కృత ఉపాధ్యాయులు వ్యాసశ్రీ పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన

పద్మనాభం, జూన్ 14 : కృష్ణాపురంలో రేవిడి పీహెచ్‌సీ, భీమిలి టీబీ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బీసీజీ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ టీబీని శాశ్వతంగా నివారించడానికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బీసీజీ వ్యాక్సిను వేయిస్తుందన్నారు. దీన్ని 18 ఏళ్లు దాటిన వారు, టీబీ మందులు వాడుతున్నవారు, 60 ఏళ్లు దాటిన వారు, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి సచివాలయంలో సోమ, గురువారం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేవిడి పీహెచ్‌సీ సిబ్బంది గోపాలకృష్ణ శ్యామ్, భీమిలి టీబీ సిబ్బంది కనకారావు, చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, స్థానిక నాయకులు అప్పలనాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బి. శ్రీను, టీడీపీ నాయకులు అచ్చింనాయుడు, రామసూరప్పడు, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.



గంటాకు వేదాశీర్వచనం చేస్తున్న పండితులు

ఎమ్మెల్యే గంటాను కలిసిన సింహాచలం ఈఓ

సింహాచలం, జూన్ 14 : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును సింహాచలం దేవస్థానం ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గంటా నివాసానికి వేద పండితులతో వెళ్లి చతుర్వేద స్వస్తి వచనాలతో ఆయనకు ఆశీస్సులు అందజేసి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో 98 వార్డు కార్పొరేటర్ నరసింహం, ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఈఈ శ్రీనివాసరాజు, డీఈఈ డీవీఎస్ రామరాజు (హరి), తదితరులు పాల్గొన్నారు.

బాలాలయంలోకి బంగారమ్మ విగ్రహాలు

సింహాచలం, జూన్ 14 : వరాహలక్ష్మీనృసింహస్వామి సోదరి, అడివివరంతో పాటు ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత బంగారమ్మ తల్లి విగ్రహాలను తాత్కాలికంగా నిర్మించిన బాలాలయంలో శుక్రవారం ప్రతిష్ఠించారు.పాత ఆలయాన్ని తొలగించి రూ. 35 లక్షలతో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈమేరకు అమ్మవారి విగ్రహాలను నెల రోజుల క్రితం పైడితల్లెమ్మ ఆలయంలో ఉంచారు. ఈనెల 1న జరిగిన గ్రామ సభలో దేవస్థానం అధికారుల తీరుపై విమర్శలు రావడంతో నూతనంగా బాలాలయాన్ని నిర్మించారు. పండితులు నిర్ణయించిన ప్రకారం బంగారమ్మ విగ్రహాలకు ఆలయ అర్చకుడు సంతోష్ శర్మ, వేద పండితుడు సుబ్రహ్మణ్యశర్మ సారథ్యంలో ఈఓ శ్రీనివాసమూర్తి, 98వ వార్డు కార్పొరేటర్ పివి నరసింహం క్షీరాభిషేకం, పవిత్ర జలాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం అమ్మవార్ల అనువంశిక పూజారి కుటుంబానికి చెందిన లండ వెంకటరమణ, దేవస్థానం ఈఈ బండారు రాంబాబు, గ్రామానికి చెందిన పెద్దలు విగ్రహాలను నూతన బాలాలయంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రతిష్ఠించారు.

ఐదు సంతకాలపై హర్షం

మద్దిలపాలెం, జూన్ 14 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపు ఫైళ్లపై తొలి సంతకాలు చేయడాన్ని హర్షిస్తూ టీడీపీ నాయకులు శుక్రవారం మంగాపురం కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ మాట్లాడుతూ పింఛను రూ. 3 వేలు నుంచి రూ. 4 వేలకు పెంచడం వల్ల ఎంతోమందికి మేలు జరుగుతుందన్నారు.

రామాలయ నిర్మాణం పూర్తి చేయాలి

పద్మనాభం, జూన్ 14 : రామాలయం నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని సమరసత సేవా ఫౌండేషన్ ప్రముఖ్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ రెల్లిపేటలో శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రజలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్తీల్లో కూడా రామాలయం నిర్మించాలని టీటీడీని ఎంతోకాలంగా అభ్యర్థించడంతో సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 822 రామాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఈ నిధులతో ఇప్పటికే 821 ఆలయాల నిర్మాణం పూర్తిచేసి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇక్కడ కూడా మాజీ ఎంపీపీ గోపీబాబుతో పాటు పలువురు దాతలు ఆలయ నిర్మాణం పూర్తి చేయించడానికి ముందుకు వచ్చిన నేపథ్యంలో ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి.గోపీబాబు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పీవీరమణ, మాజీ ఉపసర్పంచ్ చంద్రరావు, సమరసత సేవా ఫౌండేషన్ ప్రముఖులు గంగాధర్, నరేంద్ర, గౌరినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అనితకు హోం శాఖ కేటాయించడం పట్ల హర్షం

ఎండాడ, జూన్ 14 : పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితకు హోం శాఖ కేటాయించడంతో స్థానిక అంబేడ్కర్ కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.శుక్రవారం వారు కాలనీలో 8వ వార్డు టీడీపీ అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో అంబేడ్కర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కృష్ణమూర్తి, బెల్లాన శ్రీనివాస్, రమేష్, రవ్వ రమేష్, బండయ్య, టీడీపీ నాయకులు పరమేశ్వరరావు, దొరబాబు, మంగాదేవి, అప్పలరాజు పాల్గొన్నారు. తొలుత వారు సామాజిక భవనం ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మద్దిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

పద్మనాభం, జూన్ 14 : మద్ది గ్రామంలో రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరును ఎంపీపీ రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో లోవోల్టేజీ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మరు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యనారాయణ, శ్రీను, ఎర్నాయుడు, నారాయణరావు, అప్పలనాయుడు, కృష్ణ పాల్గొన్నారు.

నిరుపేదకు ఎమ్మెల్యే గంటా ఆర్థిక సాయం

భీమునిపట్నం (రూరల్), జూన్ 14 : నాగమయ్యపాలెం గ్రామానికి చెందిన బొడ్డు మసేనమ్మకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తరఫున జనసేన నాయకుడు నీలాపు శంకరరెడ్డి శుక్రవారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. ఎన్నికల ప్రచార సమయంలో గంటా ఆ గ్రామానికి వచ్చినప్పుడు నడవలేని స్థితిలో ఉన్న మసేనమ్మ దుస్థితి గురించి జనసేన నాయకులు వివరించారు. ఈమేరకు గంటా ఆమెకు ఆర్థిక సహాయాన్ని అందించారు.



ఎంపీ శ్రీభరత్‌తో వార్డు కార్పొరేటర్ నరసింహం, తదితరులు

ఎంపీ శ్రీభరత్‌కు ఘన స్వాగతం

సింహాచలం, జూన్ 14 : ఢిల్లీ నుంచి నగరానికి వచ్చిన ఎంపీ శ్రీభరత్‌కు 98వ వార్డు నాయకులు విమానాశ్రయంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పివి నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, జూన్ 14 : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు.ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్ర నామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

అక్రమ నిర్మాణం తొలగింపు

భీమునిపట్నం, జూన్ 14 : మండలంలోని కాపులుప్పాడ సర్వే నంబరు 314 లో ఉన్న ప్రభుత్వ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని రెవెన్యూ సిబ్బంది శుక్రవారం తొలగించారు. వార్డు సచివాలయం సమీపంలో ఎస్సీ కాలనీ దగ్గరలో ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణానికి చేపడుతున్న విషయమై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ టి. గోవింద ఆదేశాలతో వీఆర్‌ఓ గుర్ల అప్పారావు, వీఆర్‌ఏలు సురేష్, ధనరాజ్ ఆధ్వర్యంలో పునాదులు తొలగించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

ఆనందపురం, జూన్ 14 : గంభీరం పంచాయతీ కల్లివానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో శ్రీదేవి మాట్లాడుతూ చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించడం వల్ల విద్యతో పాటు క్రమశిక్షణ, శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. అనంతరం ఆమె కేంద్రంలో ఐదేళ్లు పూర్తయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నం, ఉమా జానకి, పి. కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై హర్షం

భీమునిపట్నం, జూన్ 14 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల భీమిలి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ పార్వతీశం, కేఎస్ఎం సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు ఒక ప్రకటన విడు దల చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు వల్ల ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందన్నారు. ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల పేపర్లు ప్రభుత్వం వద్ద ఉంటాయని తెలిపారు. నూతన ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఆ యాక్టును రద్దు చేయడం అభినందనీయమని చెప్పారు.

గురుకుల విద్యార్థినికి అభినందనలు



విద్యార్థిని ఇవాంజలిన్‌తో గురుకుల పాఠశాలల సమన్వయకర్త రూపావతి

కొమ్మాది, జూన్ 14 : విదేశీ విద్య పూర్తి చేసుకుని స్వదేశానికి వచ్చిన బాలికను కొమ్మాది గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి, జిల్లా గురుకుల పాఠశాలల సమన్వయకర్త రూపవతి శుక్రవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. కొమ్మాది గురుకుల ప్రతిభా మహిళా కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రోడా ఇవాంజలిన్ సాంకేతిక, వైజ్ఞానిక రంగాల్లో ప్రతిభ చూపి అమెరికాలోని కేఎల్‌వైఈఎస్ 2023 ప్రోగామ్‌కు ఎంపికై ఏడాది పాటు అక్కడ చదివారు. శుక్రవారం ఆమె తిరిగి స్వదేశానికి వచ్చింది. కొమ్మాది గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం కొనసాగించనుంది. ఈమేరకు పాఠశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోడా ఇవాంజలిన్ మాట్లాడుతూ అక్కడి విద్యాభ్యాసం తీరు, అనుభవాలు, వాతావరణం, తదితర అంశాలను వివరించారు.

కోడ్ ముగిసినా.. తొలగని ముసుగు



భీమునిపట్నం, జూన్ 14 : ఎన్నికల నిబంధనల ప్రకారం పట్టణంలోని రాజకీయ నాయకుల విగ్రహాలకు అధికారులు తెల్లటి వస్త్రాలతో ముసుగు వేసిన విషయం తెలిసిందే. ఈమేరకు కళాశాల రోడ్డులో ఉన్న టీడీపీ నాయకుడు, భీమిలి మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మొకర నారాయణరావు విగ్రహానికి కూడా ముసుగు వేశారు. అయితే కోడ్ ఎత్తి వేసి ఇప్పటికి వారం రోజులు కావస్తున్నా..ఇప్పటికీ ఆయన విగ్రహానికి ఉన్న ముసుగు తొలగించలేదు. భీమిలి ఏఎంసీ చైర్మన్‌గా, మునిసిపల్ వైస్ చైర్మన్‌గా, వుడా డైరెక్టర్‌గా, టీడీపీ రాష్ట్ర బ్యూరో సభ్యుడిగా పని చేసిన నారాయ ణరావు విగ్రహానికి అధికారులు ముసుగు తీయకపోవడం విచారకరమని పలువురు ఆవేదన చెందుతున్నారు.



జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో మినీమహానాడు

జర్మనీలో ఘనంగా టీడీపీ విజయోత్సవం

అమరావతి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో మినీమహానాడు ఘనంగా జరిగింది. ఏపీలో విధ్వంసకర, నియంత పాలనకు చరమగీతం పాడినందుకు జర్మనీలో ఎన్నారై టీడీపీ విజయోత్సవాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ మాట్లాడుతూ... 'ఈ ఎన్నికల్లో ఎన్నారైలు టీడీపీ విజయం కోసం ఎనలేని కృషి చేశారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు, కుటుంబాలు వదిలి, ఏపీకి వచ్చి, పార్టీ విజయం కోసం పనిచేశారు. నియంత జగన్‌రెడ్డి సామ్రాజ్యాన్ని నేలమట్టం చేసిన యోధుడు చంద్రబాబు. రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన దార్శనికుడు చంద్రబాబుపై నమ్మకంతో కూటమికి ప్రజలు పట్టం కట్టారు' అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఎన్నారై కోర్ కమిటీ నేతలు కుర్ర పవన్, బీ శివ, కొర్రపాటి సుమంత్, దాసరి వంశీ, కోనేరు నరేశ్, శ్రీకాంత్, వెంకట్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిపథ్ సమీక్షకు కమిటీ..17న కేంద్రానికి నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 14: ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారు 2022లో తీసుకొచ్చిన పథకంపై మొదటి నుంచీ అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా లోక్‌సభ ఎన్నికల అనంతరం ఎన్డీయే మిత్రపక్షాలు, భారత సైన్యం కూడా ఈ పథకాన్ని పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని సూచించాయి. మిత్రపక్షాల నుంచి వచ్చిన ఒత్తిళ్ల నేపథ్యంలో అగ్నిపథ్‌లోని లోపాలను సరిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. ఈ పథకాన్ని సమీక్షించడానికి, అగ్నివీర్‌లకు మరింత లాభం చేకూర్చే అంశాలపై చర్చించేందుకు పది మంత్రిత్వ శాఖల కార్యదర్శులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ బృందం ఈ స్కీమ్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి అవసరమైన సిఫారసులు చేయనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఇటలీలో జరిగే జీ7 సదస్సు నుంచి తిరిగొచ్చిన తర్వాత ఈ నెల 17, 18వ తేదీల్లో ఈ కమిటీ నివేదిక ఇవ్వనున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అగ్నివీర్‌ల నియామక ప్రక్రియలో కొన్ని మార్పులను ఈ కమిటీ సూచించవచ్చు. ప్రస్తుతం నాలుగేళ్ల కాలానికి ఎంపికైన అగ్నివీర్‌లకు అదనపు ఆర్థిక ప్రయోజనాలను సిఫారసు చేయవచ్చు. అలాగే భారత సైన్యం కూడా ఈ పథకంపై ఒక అంతర్గత నివేదికను కేంద్రానికి సమర్పించే అవకాశం ఉందని భావిస్తున్నారు. అగ్నివీర్‌ల శిక్షణ వ్యవధిని పెంచడం, నాలుగేళ్లు పూర్తయిన తర్వాత రెగ్యులర్ సర్వీసుల్లోకి చేరేవారి శాతాన్ని పెంచడం వంటి మార్పులు దీనిలో ఉండవచ్చు. ఈ సిఫారసులతోపాటు మిత్రపక్షాల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రధాని కార్యాలయం తుది నిర్ణయం తీసుకునే అవకాశ ఉంది.

త్వరలో క్యాబినెట్ ముందుకు కోవింద్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 14: 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదికను సాధ్యమైనంత త్వరగా కేంద్ర కేబినెట్ ముందుంచాలని న్యాయ మంత్రిత్వ శాఖ యోచిస్తున్నట్టు తెలిసింది. ఇది లెజిస్లేటివ్ విభాగం 100 రోజుల ఎజెండాలో భాగంగా ఉన్నట్టు శుక్రవారం సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. తదుపరి ప్రభుత్వం కోసం 100 రోజుల అజెండాను రూపొందించాలని లోక్‌సభ ఎన్నికలకు ముందు అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా ఒకే దేశం - ఒకే ఎన్నికపై రామ్‌నాథ్ కోవింద్ కమిటీ తన నివేదికను మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. ఇందులో మొదటి దశగా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. ఆ తర్వాత 100 రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని సూచించింది. కమిటీ సిఫారసుల అమలును పరిశీలించేందుకుగాను ఒక అమలు బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. మరోవైపు జమిలి ఎన్నికలపై లా కమిషన్ కూడా సొంతంగా వేరే నివేదికను రూపొందిస్తున్నట్టు సమాచారం.

జూలై 22న కేంద్ర బడ్జెట్!

న్యూఢిల్లీ, జూన్ 14: 2024-25 ఏడాదికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను జూలై 22న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పడిన 18వ లోక్‌సభ సమావేశాలు జూన్ 24 నుంచి జూలై 3 వరకు జరుగుతాయని పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఇందులో కేవలం ఐదు రోజులే పనిదినాలున్నాయి. సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నికకే ఈ సమయం సరిపోతుంది. అందువల్ల పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలని భావిస్తున్నారు. జూలై 22 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు వర్షాకాల సమావేశాలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ఆ సమావేశాల తొలి రోజు, జూలై 22న పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

వచ్చే వారం బొగ్గు గనుల వేలం: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వాణిజ్యపర అవసరాల కోసం ఉద్దేశించిన బొగ్గు గనుల వేలం వచ్చే వారం జరుగుతుందని బొగ్గు గనుల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో పదో రౌండ్ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని నిర్వహిస్తారని పేర్కొంది. ఇందులో 62 బ్లాకులను అమ్మకానికి పెడుతారని తెలిపింది. బొగ్గును ఎవరు వినియోగిస్తారన్నదానితో సంబంధం లేకుండా గనుల కేటాయింపు ఉంటుంది. పూర్తి పారదర్శకతతో వేలం జరుపుతామని, గరిష్ఠ ఆదాయాన్ని పొందేందుకు ప్రయత్నిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపర బొగ్గు బ్లాకుల వేలాన్ని ప్రధాని మోదీ 2020 జూన్‌లో ప్రారంభించారు. ఇంతవరకు జరిగిన తొమ్మిది రౌండ్ల వేలంలో 256 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్న 107 బ్లాక్‌లను వేలం వేశారు. వీటిలో 11 బ్లాక్‌ల్లో బొగ్గు తవ్వకాలు ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా గత ఏడాది 17.5 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగింది. కిషన్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టగా శుక్రవారం తొలిసారిగా బొగ్గు, గనుల శాఖల అధికారులతో సమావేశమయి సమీక్ష జరిపారు. ఈ రంగాల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు ఉద్దేశించిన ప్రణాళికలను, ఇంతవరకు సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.

పోక్సో కేసులో యడియూరప్పకు ఉపశమనం

బెంగళూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ కావడంతో ఇరకాటంలో పడ్డ బీజేపీ సీనియర్ నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పకు ఉపశమనం లభించింది. రెండువారాలపాటు ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం శుక్రవారం ఆదేశించింది. యడియూరప్పకు వయసు పైబడిందనీ, సహజంగానే ఆరోగ్య సమస్యలు ఉంటాయనీ, అరెస్టు చేసి విచారణ చేయాల్సిన అవసరం లేదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ ఎస్.దీక్షిత్ అభిప్రాయపడ్డారు. విచారణ చేయవచ్చనీ, అరెస్టు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సీఆర్‌పీసీ 41ఏ ప్రకారం మార్చి 28న పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఏప్రిల్ 12న యడియూరప్ప విచారణకు హాజరయ్యారు. రెండో నోటీసుకు ఆయన విచారణకు వెళ్లలేదు. జూన్ 17న విచారణకు హాజరవుతానని తెలిపారనీ, ఈ నేపథ్యంలో యడియూరప్ప అరెస్టు అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. గురువారం పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌కు కోర్టు అరెస్టు వారెంట్ జారీచేసిన విషయం తెలిసిందే. యడియూరప్ప అరెస్టు అవుతారని పార్టీ వర్గాల్లో ఆందోళన రేగింది. ఆయన బెయిల్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం అరెస్టు అవసరం లేదని స్పష్టం చేసింది. దీంతో పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణ, రామకృష్ణ ఎన్నిక

మండపేట, జూన్ 14: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో శుక్రవారం జరిగిన ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సభలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.వి.కృష్ణ (గుంటూరు), ఎం.రామకృష్ణ (విజయవాడ), రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చీకట్ల వేంకటేశ్వరరావు (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా), సహాయ కార్యదర్శిగా కె.రమేష్ (చిత్తూరు), కోశాధికారిగా ఎస్.బాలరాజు (కర్నూలు), కార్యవర్గ సభ్యులుగా షేక్‌అజీజ్ బాషా(కర్నూల్), ఆర్.కనకారావు(విజయవాడ), రాజశేఖర్(పశ్చిమగోదావరి జిల్లా), శంకర్ (గుంటూరు), సూరిబాబు (తూర్పుగోదావరి) ఎన్నికయ్యారు. వారితోపాటు నలుగురు కోఆప్షన్‌సభ్యులు, 15మంది రాష్ట్రకౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఐదేళ్ల విధ్వంసానికి ప్రతిరూపాలు





అమరావతి సచివాలయంలో గత ఐదేళ్లుగా నిరుపయోగంగా వదిలేయడంతో పాడైపోయిన బ్యాటరీ ఆటోలు, సైకిళ్లు. సచివాలయానికి వెళ్లే ఉద్యోగులు, సందర్శకుల కోసం అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం వీటిని సమకూర్చింది. అప్పట్లో అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వం అమరావతిని పక్కన పెట్టడంతో ఇవి కూడా శిథిలావస్థకు చేరాయి. ఇక, కియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్లు కూడా నిరుపయోగంగా మిగిలిపోయాయి.



చేనేతకు శరాఘాతం!

- ఆప్కోను ప్రక్షాళన చేస్తామన్న హామీకి జగన్ నీళ్లు
- నేతన్నల వెతలు పట్టించుకోని గత వైసీపీ సర్కారు
- ఆప్కో షోరూముల వార్షిక టర్నోవర్ అంతంతమాత్రం
- అయినా ఫర్నీచర్, అలంకరణలకు రూ.కోట్లల్లో వ్యయం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

నేతన్నల బతుకు భారమైంది. ఊళ్లల్లో మగ్గం చప్పుళ్లు కరువయ్యాయి. నేత కార్మికులు భవన నిర్మాణ పనుల్లో రోజువారీ కూలీలుగా మారిపోయారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం, ఆప్కో నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడం, నూలుకు రాయితీలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో చేనేత రంగం పరిస్థితి చిరిగిన వస్త్రంలా మారింది. తరతరాలుగా నమ్ముకున్న వృత్తి నేతన్నలను పస్తులు పెడుతోంది. రాష్ట్రానికి ఖండాంతర ఖ్యాతిని ఆర్జించి పెట్టిన చేనేత రంగాన్ని కాపాడుకోవడానికి గత ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయి. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత పరిశ్రమను ఆదుకుంటామని గత సీఎం జగన్ ఇచ్చిన హామీ ఎక్కడా అమలు కాలేదు. ఎన్నికల ముందు ఆప్కోను ప్రక్షాళన చేస్తానని చెప్పి... చివరకు చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జగన్ బొమ్మను ముద్రించి మరీ ఇచ్చిన యూనిఫాంను పొరుగు రాష్ట్రాలకు చెందిన మరమగ్గాల నుంచి కొనుగోలు చేశారు. రూ.వేల కోట్ల ఆర్డర్ అటు పోవడంతో ఇక్కడి చేనేత సొసైటీల్లో వస్త్ర నిల్వలు పేరుకుపోయాయి. వీటిని పూర్తిగా గాలికొదిలేసిన రాష్ట్ర చేనేత జౌళి శాఖ... పొరుగు రాష్ట్రాలిచ్చే కమీషన్ల కోసం వారినుంచి విద్యార్థుల యూనిఫాం కోసం కోట్లాది మీటర్ల వస్త్రం కొనుగోలు చేసిందంటూ విజిలెన్స్‌కు ఫిర్యాదులు అందుతున్నాయి. ఆప్కో ఉన్నతాధికారిగా అదనపు బాధ్యతల్లో పనిచేసిన ఒక ఐఏఎస్ అధికారి నాసిరకం వస్త్రాలను ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని ఆరోపణలు



వెల్లువెత్తుతున్నాయి. వీటికితోడు ఆప్కో షోరూమ్‌ల అలంకరణలకు రూ.కోట్లల్లో ఖర్చు చేస్తున్న కొందరు అవినీతి అధికారులు సంస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఏసీబీకి ఫిర్యాదులొస్తున్నాయి. ఈ వ్యవహారం చేనేత, జౌళిశాఖలో చర్చనీయాంశంగా మారింది.

ఏదీ ఆనాటి ఊతం?

ధర్మవరం, మదనపల్లె, శ్రీకాళహస్తి, వెంకటగిరి, ఎమ్మిగనూరు, చీరాల, ఉప్పాడ, మంగళగిరి, పెడన, రాజమండ్రి, పొందూరు తెలుగుజాతి ఔన్నత్యానికి ప్రతీకలుగా నిలిచాయి. అలాంటి ప్రాంతాల్లోని చేనేత కళాకారులను గౌరవిస్తూ టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే చేనేత వస్త్రాలను స్వయంగా తాను ధరించడంతో పాటు ఆ రంగానికి జవజీవాలు నింపారు. చంద్రబాబు ప్రభుత్వం కూడా పలు పథకాలు కొనసాగించింది. చేనేత రంగానికి ఊతమిస్తూ మార్కెటింగ్ సదుపాయాలు కల్పించింది. ఆప్కోను బలోపేతం చేసి రిబేటు అమలు చేసింది. సహకార సంఘాల్లో కార్మికుల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంది. వాటిలో సభ్యులైన కార్మికులకు 'త్రిఫ్ట్' పథకాన్ని ప్రవేశపెట్టి నేత కార్మికులు నెలవారీ ఆదాయంలో 8శాతం పొదుపు చేస్తే అందుకు సమానంగా ప్రభుత్వం మరో 8శాతం కలిపేది. పట్టుచీరలు నేసే కార్మికులకు ముడిసరుకు రాయితీగా నెలకు రూ2వేలు చెల్లించేది. ఇలా గత ప్రభుత్వం వీలైనంత మేరకు చేనేతలకు ప్రోత్సాహం అందించింది. అయితే అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ వాటన్నింటినీ రద్దు చేసేశారు. చేనేత అనుబంధ రంగాల్లో 3.5లక్షల మందికి పైగా పనిచేస్తుంటే కేవలం 81వేల మందికే నేతన్న నేస్తం వర్తింపజేసి సరిపెట్టారు.

కాసుల కోసం కక్కుర్తి

రాష్ట్రంలో లక్షన్నర వరకూ చేనేత మగ్గాలుంటే సుమారు 800 చేనేత సహకార సంఘాలున్నాయి. వాటి ద్వారా ఉపాధి పొందే నేతన్నను ఆదుకోవడానికి గత ప్రభుత్వాలు నూలు, పట్టు, ఇతర ముడిసరుకు రాయితీపై సరఫరా చేసేవి. ఈ సహకార సంఘాల నుంచి ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాన్ని కొనుగోలు చేసి చేనేతకు ఊతమిచ్చేవి. ఆప్కో వస్త్రాల విక్రయాలకు తోడ్పాటు అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ కోసం చంద్రబాబు ప్రభుత్వం గట్టిగా శ్రమించింది. అయితే గత జగన్ ప్రభుత్వం మాత్రం పాఠశాల విద్యార్థులకు ఇచ్చే యూనిఫాం కోసం కోట్లాది మీటర్ల వస్త్రం అవసరం కాగా రాష్ట్రంలోని ఒక్క చేనేత సంఘానికి లేదా కార్మికుడికి నూలు ఇచ్చిన పాపాన పోలేదు. అయితే పాఠశాల విద్యార్థుల యూనిఫాంను మన చేనేతల నుంచే కొనుగోలు చేయాలని ఆదేశించినట్లు ఎన్నికల ప్రచారంలో జగన్ బహిరంగంగా చెప్పారు. టెక్స్‌టైల్ కమిటీ ద్వారా కొన్నామని అధికారులు పైకి చెబుతున్నా నాణ్యతను నిర్ధారించే 'రైట్స్' వద్దన్నా కొనుగోలు చేయడం వెనుక కోట్లాది రూపాయల కమీషన్లు చేతులు మారాయని బలమైన వాదన వినిపిస్తోంది.

వ్యాపారం లేకున్నా సోకులు: చేనేత కార్మికులకు ముడిసరుకు ఇచ్చి, వస్త్రాల ఉత్పత్తికి తోడ్పాటు అందించి, వాటిని కొనుగోలు చేసి ఆప్కో ద్వారా విక్రయాలు పెంచాల్సిన చేనేత జౌళిశాఖ అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తోంది. వస్త్రాల నిల్వలు పెంచి వ్యాపారాభివృద్ధి చేయకుండా షోరూమ్‌ల్లో లైట్లు, ఫర్నీచర్, ఇతర అలంకరణలకు రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. ఒక ఉన్నతాధికారి కమీషన్లకు కక్కుర్తిపడి ఈ హంగుల కోసం ఒక్కో షోరూమ్‌కు రూ.25లక్షల నుంచి 40 లక్షల వరకూ ధారపోశారు. అయితే ఏడాది మొత్తం మీద చూసినా ఆ షోరూమ్‌ల టర్నోవర్ అంత లేకపోవడం ఆశ్చర్యకరం. మరోవైపు సిబ్బందికి ప్రతినెలా రూ.2.5 కోట్ల జీతాలు చెల్లిస్తున్న ఆప్కో ఆ మాత్రం టర్నోవర్ కూడా చేయకపోవడం సంస్థను ఏ స్థాయిలో నిర్వీర్యం చేస్తున్నారనే దానికి ప్రత్యక్ష నిదర్శనం. రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరనున్న టీడీపీ కూటమి ప్రభుత్వమైనా ఆప్కోను సంస్కరించాలని, చేనేత రంగానికి ఊపిరులూదాలని ఆ వర్గాలు కోరుతున్నాయి.



ఐఎన్ఎస్ జలాశ్వ యుద్ధనౌకలో సెయిలర్లతో ముచ్చటిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

శాంతి, స్వేచ్ఛా నౌకాయానానికే ప్రాధాన్యం

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి

విశాఖపట్నం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): హిందూ మహాసముద్రంలో స్వేచ్ఛా నౌకాయానానికి, శాంతి, సుస్థిరతకు, సముద్రపు దొంగల బెడద నివారణకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వెల్లడించారు. శుక్రవారం ఆయన తూర్పు నౌకాదళాన్ని సందర్శించారు. కార్యాచరణ సంసిద్ధతను సమీక్షించారు. సముద్ర పర్యటన చేశారు. ఐఎన్ఎస్ జలాశ్వను సందర్శించి సెయిలర్లతో ముచ్చటించారు. అంతకుముందు సైనిక వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హిందూ, పసిఫిక్ సముద్ర తీర ప్రాంతాల్లో ఏ జాతీ నష్టపోకుండా నౌకాదళం సమర్థంగా వ్యవహరిస్తుందన్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేకవిమానంలో విశాఖ వచ్చిన రాజ్‌నాథ్‌కు నేవీ ఎయిర్‌పోర్టు ఐఎన్ఎస్ డేగాలో కలెక్టర్ మల్లికార్జున, ఎంపీ ఎం.శ్రీభరత్, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, తూర్పు నౌకాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ స్వాగతం పలికారు.

దివ్యాంగురాలిపై అఘాయిత్యం

- పోలీసుల అదుపులో ముగ్గురు అనుమానితులు

చీమకుర్తి, జూన్ 14: ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలపరిధిలోని ఓ గ్రామంలో మాటలు రాని, వినపడని యువతిపై 8నెలలుగా అఘాయిత్యం జరుగుతున్నట్లు బయటపడింది. ఆ యువతి గర్భిణి అని తేలటంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసిన చీమకుర్తి పోలీసులు.. యువతి గుర్తించిన మేరకు అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. ఈ ముగ్గురిలో ఒకరు అవివాహితుడు కాగా ఇద్దరు వివాహితులు. బాధితురాలికి ఆసుపత్రిలో వైద్యసేవలు అందిస్తున్నారు. గ్రామంలో సంచలనం రేపిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నామని సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

పోతూ పోతూ.. విద్యార్థులపై ప్రయోగం



- ఇంటర్ సప్లిమెంటరీకి ఆన్‌లైన్ మూల్యాంకనం
- వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర ఇబ్బందులు
- ఆన్‌లైన్‌తో జూనియర్ లెక్చరర్లకు పాట్లు
- ఇప్పటివరకూ దిద్దింది 35% పేపర్లే
- ఉన్నత విద్య అడ్మిషన్లకు అడ్డంకులు

అమరావతి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం పోతూ పోతూ.. చేసిన ప్రయోగం ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ముందస్తు ఆలోచన లేకుండా సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాలను ఆన్‌లైన్ విధానంలో మూల్యాంకనం చేయించాలని ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఉన్నత విద్య అడ్మిషన్లకు అడ్డంకిగా మారింది. మూల్యాంకనం ప్రారంభమై పది రోజులు దాటినా ఇప్పటికీ 35 శాతం కూడా పూర్తికాలేదు. అసలు ఎప్పుడు పూర్తవుతుందో.. ఫలితాలు ఎప్పుడు విడుదల చేస్తారో.. కూడా స్పష్టత లేదు. మరోవైపు ఇప్పటికే ఈఏపీసెట్ ఫలితాలు విడుదల కావడం, డిగ్రీ అడ్మిషన్లకు షెడ్యూల్ సిద్ధం చేస్తుండటంతో విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది.

ఏకపక్షంగా నిర్ణయం

ఇంటర్ విద్యార్థుల సమాధాన పత్రాలను ఏటా జూనియర్ లెక్చరర్లు మాన్యువల్ విధానంలో మూల్యాంకనం చేస్తారు. ఈ ఏడాది రెగ్యులర్ పరీక్షలకు కూడా అదే విధానంలో పూర్తిచేశారు. కానీ.. సప్లిమెంటరీ, బెటర్‌మెంట్ పరీక్షలు పూర్తయిన తర్వాత అకస్మాత్తుగా ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయాలని ఇంటర్ విద్యాశాఖ ఆదేశించింది. రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు సప్లిమెంటరీ, బెటర్‌మెంట్ పరీక్షలు రాశారు. సబ్జెక్టుల ఆధారంగా 12.7 లక్షల సమాధాన పత్రాలు వచ్చాయి. ఒక్కో సమాధాన పత్రం 24 పేజీల బుక్‌లెట్ రూపంలో ఉంటుంది. వాటన్నిటినీ ఇంటర్ విద్యాశాఖ అధికారులు స్కానింగ్ చేయించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. జూనియర్ లెక్చరర్లు (జేఎల్స్) వాటిని డౌన్‌లోడ్ చేసుకుని మూల్యాంకనం చేస్తున్నారు. అయితే చాలాచోట్ల సమాధానపత్రాలు సక్రమంగా డౌన్‌లోడ్ కావడంలేదు. ఇష్టానుసారంగా స్కానింగ్ చేయడంతో సమాధానాలు సరిగా కనిపించడం లేదు. జేఎల్స్ వాటిని చూసి మార్కులు వేయడం, మూల్యాంకనం పూర్తయిన తర్వాత తిరిగి వాటిని అప్‌లోడ్ చేయడం.. ఇదంతా పెద్ద ప్రహసనంగా మారింది. ఆన్‌లైన్ మూల్యాంకనం చేపట్టిన అధికారులు జేఎల్స్‌కు ల్యాప్‌టాప్‌లు ఉన్నాయా? లేవా? అనేది పరిశీలించలేదు. వెబ్‌క్యామ్‌లు లేని కంప్యూటర్లలో మూల్యాంకనం చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే మూల్యాంకనం చేస్తున్న సమయంలో పేపరు దిద్దే జూనియర్ లెక్చరర్ వెబ్‌క్యామ్‌లో కనిపిస్తూ ఉండాలి. ఇవన్నీ ఆన్‌లైన్ మూల్యాంకనంలో తీవ్ర జాప్యానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. ఒక్కో జేఎల్ కనీసం 40 నుంచి 70 పేపర్లు దిద్దాలనే నిబంధన ఉండగా ఇప్పటివరకూ వాటిలో సగం కూడా పూర్తికాలేదు.

బోధన ఆపి పేపర్లు దిద్దండి

మూల్యాంకనంలో తీవ్ర జాప్యంతో నష్ట నివారణ చర్యలకు దిగిన అధికారులు మొత్తం బోధన నిలిపేయాలని ఆదేశించారు. మూల్యాంకనం పూర్తయ్యేవరకూ ఇతర పనులేమీ చేయొద్దని స్పష్టం చేశారు. గతంలో మూల్యాంకనంలో పాల్గొనే జేఎల్స్ విడతల వారీగా మూల్యాంకనం చేసేవారు. కానీ ఇప్పుడు మొత్తం పనులు ఆపేసి దీనిపైనే కూర్చోవాలని అధికారులు చెబుతున్నారు. గతేడాది జూన్ 13న సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఏడాది 20వ తేదీకి కూడా ఫలితాలు వస్తాయన్న నమ్మకం లేదు. మరోవైపు డిగ్రీ అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదల చేసేందుకు ఉన్నత విద్యామండలి సిద్ధమైంది. ఇప్పుడు కాకుండా రెండో విడతలో అయితే కోరుకున్న సీట్లు దక్కే అవకాశాన్ని విద్యార్థులు కోల్పోతారు.

రిటైరైనా.. రైట్ రైట్..!

- ఎన్నికల ముందు వైసీపీ సర్కారు ఆగడాలు
- అనుకూల అధికారులకు మళ్లీ పోస్టింగులపై సర్వత్రా చర్చ

అమరావతి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సర్వీసులో రిటైరైన కొందరు అధికారులను మళ్లీ కొనసాగిస్తూ వైసీపీ సర్కారు ఎన్నికల ముందు హడావుడిగా ఆదేశాలివ్వడంపై సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న అడిషనల్ సెక్రటరీ ఎం.ప్రతాప్‌రెడ్డి ఏప్రిల్ 30న రిటైరయ్యారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎస్‌గా ఉన్న జవహర్‌రెడ్డి మార్చి 12న ఆయన రీపోస్టింగ్‌కు ఆదేశాలు జారీచేయడం చర్చనీయాంశంగా మారింది. అలాగే.. వైసీపీ సేవలో తరించిన ఉపాధి హామీ పథకం డైరెక్టర్ చినతాతయ్య రిటైర్ అయినా.. గ్రామీణాభివృద్ధి శాఖలో కొనసాగిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఎన్నికలకు ముందు ఆదేశాలిచ్చింది. మంత్రి పెద్దిరెడ్డి అండతో చక్రం తిప్పిన చినతాతయ్య రిటైరైన తర్వాత పైరవీలు చేసి రెండు సార్లు ఎక్స్‌టెన్షన్ దక్కించుకున్నారు. తిమ్మిని బమ్మిని చేసే సామర్థ్యం ఉన్న ఆయన గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రి నారాయణ సిఫారసులతో మెప్మా మిషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పెద్దిరెడ్డి చెంతకు చేరారు. సెర్ప్ విభాగంలో అభయహస్తం డైరెక్టర్‌గా నియమితులైన ఆయనకు ఉపాధి హామీ పథకం డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒకప్పుడు ఐఏఎస్ అధికారులు నిర్వహించిన ఉపాధి హామీ పథకం డైరెక్టర్ బాధ్యతలను ఇప్పుడు ఈ రిటైర్డ్ అధికారి నిర్వహిస్తున్నారు. ఉపాధి పథకాన్ని అధికార పార్టీ కార్యకర్తల కల్పతరువుగా మార్చడంలో సిద్ధహస్తుడిగా మారిన ఈ అధికారి మేలో బాధ్యతలు వదిలేయాల్సి ఉన్నా.. రెండు నెలల ముందే కొనసాగింపు ఉత్తర్వులు తెచ్చుకున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆయనకు మే 1 నుంచి మరో ఏడాది కొనసాగేలా రీపోస్టింగ్ ఇచ్చారు.

100 కోట్ల బ్యాంకు మోసం కేసు.. రంగంలోకి దిగిన ఈడీ

- హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లో సోదాలు

హైదరాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వ్యాపార విస్తరణ కోసం రూ.101.48 కోట్ల బ్యాంకు రుణం తీసుకుని దారిమళ్లించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈడీ ప్రత్యేక బృందాలు హైదరాబాద్, కర్నూల్, ఘజియాబాద్‌లో తనిఖీలు చేపట్టాయి. రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు వి.రాఘవేంద్ర, రవికుమార్‌లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.101.48 కోట్ల రుణం తీసుకున్నారు. సెల్‌ఫోన్ల ట్రేడింగ్, మార్కెటింగ్ నిర్వహించే ఈ సంస్థల వ్యాపారాల విస్తరణ పేరుతో బ్యాంకు నుంచి రుణం తీసుకుని దారిమళ్లించారు. బ్యాంకు అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెంగళూరు సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగింది. శుక్రవారం ఏకకాలంలో వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో బ్యాంకు రుణాన్ని దారిమళ్లించి కొన్న ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డైరెక్టర్ల బ్యాంకు ఖాతాల్లోని రూ.1.45 కోట్లు ఫ్రీజ్ చేశారు. డిజిటల్ ఆధారాలు, కేసు దర్యాప్తునకు సంబంధించిన కీలక పత్రాలు సోదాల్లో స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.

హౌసింగ్‌లో వసూల్ రాజాలు

- ఉద్యోగ విరమణ వయసు పెంపుపై కోర్టుకు వెళ్దామంటూ మాయ మాటలు
- రిటైర్డ్ ఉద్యోగులకు జేఏసీ నేత వల
- ఒక్కొక్క రిటైర్డ్ ఉద్యోగి నుంచి 30 వేలు చొప్పున వసూళ్లకు ప్రణాళిక
- నేడు మంత్రి కొలుసు అపాయింట్‌మెంట్ ఉందంటూ మెసేజీలు

అమరావతి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గృహ నిర్మాణ శాఖలో వసూల్ రాజాలు తెరమీదికి వచ్చారు. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, ఈ క్రమంలో కోర్టుకు కూడా వెళ్తున్నామని నమ్మబలుకుతున్నారు. కోర్టు ఖర్చుల కింద సొమ్ములు ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.30వేల చొప్పున వసూలుకు నిర్ణయించారు. "రాష్ట్ర గృహనిర్మాణశాఖకు కొత్త మంత్రిగా కొలుసు పార్థసారథి వచ్చారు. ఆయన శనివారం(నేడు) ఉదయం 7గంటలకు మనకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. గృహనిర్మాణశాఖ ఉద్యోగుల జేఏసీ తరఫున అందరం వెళ్లి మంత్రిని కలుస్తున్నాం. గత నెలలో రిటైరైన ఉద్యోగులు, ఈనెల్లో రిటైరవుతున్నవారు తమ ఆధార్ కార్డులు, ప్రొసీడింగ్స్ కాపీలు తీసుకుని రావాలి. మంత్రిని కలిసి చర్చించిన అనంతరం లాయర్‌ను కలిసి కోర్టులో కేసు ఫైల్ చేస్తాం. కోర్టు నుంచి స్టే తెచ్చుకుంటే రిటైరైనవారంతా సర్వీసులో కొనసాగడానికి అవకాశం ఉంటుంది. రెండు, మూడు నెలల్లో 62ఏళ్ల పదవీ విరమణ వయసు డిమాండ్ సాధించుకోవడానికి అవకాశముంది. స్టే తెచ్చుకునేందుకు రూ.30 వేల చొప్పున లాయర్ తీసుకుంటున్నారు. కాబట్టి మీరందరూ ముందుకు రండి. లేదా మీకు తెలిసిన లాయర్లు ఉంటే వారి ద్వారా కోర్టుకు వెళ్లండి. విజయవాడలో ఒక లాయర్ చేస్తాడన్న నమ్మకంతోనే ఆయనతో మాట్లాడుతున్నాం. అయితే, రేపు 'మీరు మాట్లాడిన లాయరే కదా.. స్టే కూడా తీసుకురాలేకపోయాడు' అంటే మా దగ్గర ఆన్సర్ లేదు" ఇదీ.. గృహ నిర్మాణ శాఖలో రిటైరైన ఉద్యోగులకు శుక్రవారం ఆ శాఖ ఉద్యోగుల జేఏసీ నేత ఒకరు వాట్సాప్ ద్వారా పంపించిన వాయిస్ మెసేజ్. కేవలం రూ.30 వేలతో రెండేళ్లపాటు సర్వీసులో కొనసాగే అవకాశం లభిస్తుందంటూ రిటైర్డ్ ఉద్యోగులకు ఆశలు కల్పిస్తూ ఈ వసూళ్ల పర్వానికి ప్రణాళిక రచించారు. హౌసింగ్‌లో గత నెలలో 18 మంది 60 ఏళ్లకే పదవీ విరమణ చేయగా.. ఈ నెలలో మరో 48 మంది పదవీ విరమణ చేయనున్నారు. మొత్తం 66 మంది నుంచి రూ.30 వేలు చొప్పున దాదాపు రూ.20 లక్షల వరకు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. అంతా చేశాక కోర్టు నుంచి 'స్టే' రాకపోతే తమను ఏమీ అడగొద్దంటూ ముందే కండిషన్ పెట్టడం గమనార్హం.

ఇదే తొలిసారి కాదు!

హౌసింగ్‌లో ఉద్యోగుల జేఏసీ పేరుతో సొమ్ములు వసూలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది అన్ని జిల్లాల్లో హౌసింగ్ డీఈఈలుగా పని చేస్తున్న 26 మందికి ప్రభుత్వం ఈఈలుగా ప్రమోషన్లు కల్పించింది. ఈ పదోన్నతులకు ఒక రేటు.. పని చేస్తున్న చోటనే పోస్టింగ్ ఇచ్చేందుకు మరో రేటు చొప్పున.. ఆ 26 మంది నుంచి రూ.లక్షల్లో వసూలు చేశారు. ఈ వ్యవహారాన్ని 'ఆంధ్రజ్యోతి' బయట పెట్టడంతో అప్పటి ప్రభుత్వం పదోన్నతులను నిలిపివేసింది. ఈ వసూళ్ల వ్యవహారంపై తూతూ మంత్రంగా విచారణ జరిపించి.. వసూళ్లకు ఆధారాల్లేవంటూ నివేదిక తెప్పించుకుని, డీఈఈలకు ప్రమోషన్లు ఇచ్చేశారు. అప్పటి గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేశ్ పేషీ నుంచే ఈ తతంగం నడిపించినట్లు హౌసింగ్ వర్గాల్లో ఇప్పటికీ చర్చ నడుస్తోంది. తర్వాత ఏఈలకు ప్రమోషన్లు ఇప్పించే పేరుతో హౌసింగ్‌లో వసూల్ రాజాలు మరోసారి రూ.లక్షల్లో వసూళ్లు చేసినట్లు ఆరోపణలొచ్చాయి. జగన్ సర్కారు.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ 2022, జనవరి 31న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కార్పొరేషన్లలో పని చేస్తున్న ఉద్యోగులకు ఆ ఉత్తర్వులను వర్తింపజేయలేదు. దీంతో హౌసింగ్ కార్పొరేషన్‌లో కూడా 60 ఏళ్లకు రిటైరైన ఉద్యోగులందరికీ వీడ్కోలు పలుకుతూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై కొంతమంది ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఆగస్టు 31న న్యాయస్థానం వారికి వ్యతిరేకంగా తుది తీర్పును వెలువరించింది. దాంతో వివిధ క్యాడర్లలో సేవలందిస్తున్న 76 మంది రిటైర్డ్ ఉద్యోగులను హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు తొలగించారు. కాగా, హైకోర్టు తుది తీర్పు వెలువరించినా మళ్లీ పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పొడిగించాలని కోరుతూ కోర్టు వెళ్దామని జేఏసీ నేత చెప్పడం చర్చనీయాంశంగా మారింది. దీనికి తోడు మంత్రి కొలుసు అపాయింట్‌మెంట్ ఉందంటూ వాయిస్ మెసేజ్‌లు పంపించడం అనుమానాలకు తావిస్తోంది. జేఏసీ నేతలు తరచూ పదోన్నతులు, కావాల్సిన చోటకు బదిలీలు అంటూ రూ.లక్షలు కాజేస్తున్నారని, తాజాగా రిటైర్డ్ ఉద్యోగులపై పడ్డారని హౌసింగ్ ఉద్యోగులు చెబుతున్నారు.